# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

\- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 187 ఆదివారం 03 సెప్టెంబర్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


## ఆదిత్య ఎల్ 1 ప్రయోగం విజయవంతం



**నెల్లూరు**

అదిత్య ఎల్ 1 ప్రయోగం విజయవంతం అయింది. అదిత్య ఎల్ 1 ఉపగ్రహాన్ని ఇస్రో సంస్థ శనివారం ఉదయం 11.50 గంటలకు పిఎస్ఎల్వీ సి57 ద్వారా పంపించింది. సూర్యుని చుట్టూ దాగి ఉన్న వాతావరణ రహస్యాల గుట్టు విప్పడానికి సిద్ధమైంది. ఆదిత్య ఎల్ 1 మిషన్ ను భూమి నుండి 1.5 మిలియన్ కిమీ దూరంలో ఉన్న సూర్యునికి భూమికి మధ్య ఉండే లాగ్రాంజ్ పాయింట్ 1 (ఎల్ 1) చుట్టూ ఒక హాలో కక్ష్యలో ఉంచుతారు. ఆదిత్య మిషన్ ఎటువంటి గ్రహాలూ అడ్డు లేకుండా సూర్యుడిని నిరంతరం వీక్షించే విధంగా అంతరిక్షం లో నిలపడం జరుగుతుంది, ఇది ఉష్ణోగ్రత మార్పులు, వాటి పరిమాణాలు, అక్కడ జరిగే వాతావరణ మార్పుల సమాచారాన్ని అందిస్తుంది. ఆదిత్య ఎల్ మిషన్ ప్రయోగం అనం తరం 125 రోజుల పాటు సుదీర్ఘంగా ప్రయాణించి సూర్యునికి దగ్గరలోని లాంగ్ రేంజ్ 1 కక్ష దగ్గరికి చేరుకుంటుంది.

## 8న మోడీ, బైడన్ చర్చలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2**



అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ భారత్ పర్యటన షెడ్యూల్ ఖరారయ్యింది. జీ20 సదస్సులో పాల్గొనేందుకు సెప్టెంబర్ 7న ఆయన న్యూఢిల్లీ రానున్నారు. సెప్టెంబర్ 10 వరకు నాలుగు రోజుల పాటు భారత్‌లో ఆయన అధికారిక పర్యటన కొనసాగనుంది. తనకు ప్రపంచంలో భారత్ అత్యంత ముఖ్యమైన దేశమని ఈ ఏటి జీ20 సదస్సుకు భారత్ సారథ్యంవహిస్తుండటం తెలిసిందే. సెప్టెంబర్ 9, 10 తేదీల్లో న్యూఢిల్లీలో నిర్వహించనున్న ఈ సదస్సుకు పలు ప్రపంచ దేశాల అగ్రనేతలు తరలిరానున్నారు. ఈ సదస్సుకు హాజరు కాలేకపోతున్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రధాని నరేంద్ర మోదీకి రెండ్రోజుల క్రితం ఫోన్‌లో తెలియజేసినట్లు తెలుస్తోంది. అలాగే దేశ సరిహద్దుల వివాదం నేపథ్యంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కూడా ఈ సదస్సుకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.జీ20 సదస్సులో పాల్గొనేందుకు సెప్టెంబర్ 7న జో బైడెన్ న్యూఢిల్లీ వస్తున్నారు. మరుసటి రోజు.. అంటే సెప్టెంబర్ 8న ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నట్లు వైట్ హౌస్ ప్రకటించింది. ఉక్రెయిన్-రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలపై ఏర్పడుతున్న ఆర్థిక, సాంఘిక ప్రభావాన్ని తగ్గించడంపై ఈ భేటీలో వారు చర్చిస్తారని పేర్కొంది. అలాగే ఇతర అంతర్జాతీయ సవాళ్లు, పేదరికంపై పోరాటం, వాతావరణ మార్పులు తదితర అంశాలపై వారు చర్చించనున్నారు.చైనా దుందుడుకు చర్యల కారణంగా ఆసియాలో నెలకొంటున్న ఉద్రిక్త పరిస్థితులపై కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశముంది. కీలకమైన అంతర్జాతీయ అంశాల విషయంలో ప్రధాని మోదీ చూపుతున్న చొరవను బైడెన్ ప్రత్యేకంగా అభినందించే

02

## మీరు లేని లోటు తీర్చలేనిది



**కడప, సెప్టెంబర్ 2**

దివంగత మహానేత వైస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి. ఈ సందర్భంగా ఆయన తనయుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్.. తండ్రితో ఉన్న అనుబంధాన్ని, ప్రజలకు ఆయన సేవలను మరోసారి గుర్తుచేసుకున్నారు. నాన్నామీరు లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది అంటూ భావోద్వేగంతో ట్వీట్ చేశారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే లీడర్ వైఎస్ వైఎస్ రాజశేఖర్‌రెట్టి అన్నారు. ఆయన పట్ల ప్రజలకున్న ప్రేమాభిమానాలే.. తనకు కొండంత అండగా నిలిచాయని చెప్పారు. తండ్రి ఆశయాలే తనను నడిపిస్తున్నాయన్నారు. సంక్షేమం, సమగ్రాభివృద్ధి లక్ష్యాల సాధనలో ఆయన చేయిపట్టి నడిపిస్తున్నారని చెప్పారు. వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను నాన్న అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా ఇడుపులపాయలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరుగుతున్నాయి. వైఎస్ కుటుంబ సభ్యులతో పాటు వైఎస్ఆర్ అభిమానులు ఇడుపుపాలయ తరలివెళ్తున్నారు. వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించేందుకు వచ్చిన వారితో ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ ప్రాంగణం కిక్కిరిసింది. ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద షర్మిల, ఆమె తల్లి విజయమ్మ నివాళి అర్పించారు. మహానేత మన నుంచి వెళ్లిపోయి 14 ఏళ్లు పూర్తయినా ప్రజల గుండెల్లో ఆయన ఇంకా నిలిచే ఉన్నారని చెప్పారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది మంది హృదయాల్లో ని లి చి పో య్ వా ర ని తెలిపారు. రైతులకు

02

## బ్యాంకులకు చేరిన 93 శాతం 2 వేల నోట్లు

**ముంబై, సెప్టెంబర్ 2:**



ఈ ఏడాది మే 19వ తేదీన రూ.2 వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ప్రకటించిన విషయం తెలిసిందే. అంతకు ముందే సామాన్యులకు కనిపించకుండా పోయిన 2 వేల నోట్లు ఆ తర్వాత పత్తా లేకుండా పోయాయి. 2 వేల నోట్లను మార్చుకునేందుకు సెప్టెంబర్ 30వ తేదీ వరకు గడువు ఉన్నప్పటికీ.. ఎక్కడా వాటితో లావాదేవీలు నిర్వహించడంలేదు. మే 19వ తేదీన రిజర్వ్ బ్యాంక్ 2 వేల నోట్లను విత్‌డ్రా చేసుకున్నప్పటి నుంచి ఆగస్టు 31వ తేదీ నాటికి 2 వేల రూపాయల నోట్లు

02



## స్లీప్ మోడ్‌లోకి ప్రజ్ఞాన్ రోవర్

**బెంగళూరు:**

చంద్రయాన్ 3 మిషన్‌లో భాగంగా ప్రజ్ఞాన్ రోవర్ తొలివిడత ప్రక్రియ పూర్తయింది. తనకు అప్పగించిన పనులను ప్రజ్ఞాన్ విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇస్రో తాజాగా ప్రకటించింది. చంద్రుడిపై పగలు (14 రోజులు) గడువు సమీపిస్తున్న నేపథ్యంలో రోవర్‌ను సురక్షిత ప్రదేశంలో స్లీప్ మోడ్‌లోకి పంపింది. దానికి అమర్చిన ఏపీ ఎక్స్‌ఎస్, ఎల్‌ఐబీఎస్ పేలోడ్ పనులను నిలిపివేసినట్లు పేర్కొంది.

ప్రస్తుతం ప్రజ్ఞాన్ రోవర్ బ్యాటరీ పూర్తిస్థాయిలో రీఛార్జ్ అయిఉందని, మళ్లీ సూర్యోదయం కాగానే.. కాంతిని గ్రహించేందుకు వీలుగా సోలార్ ప్యానల్‌ను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొంది. తమ అంచనా ప్రకారం ఈనెల 22న చంద్రుడిపై సూర్యోదయం కావొచ్చని ఇస్రో ట్విటర్‌లో పేర్కొంది. అన్నీ సజావుగా సాగితే మరికొన్ని రోజుల పాటు

02

## పవన్ చేసిన సాయాన్ని గుర్తు పెట్టుకున్న కొలు రైతులు

**అమలాపురం సెప్టెంబర్ 2**



అందరి హీరోలకు అభిమానులుంటారు.. కానీ పవన్ కళ్యాణ్ కు భక్తులుంటారు.. ఓ వైపు సినిమాల్లో హీరోగా రాణిస్తూనే.. మరోవైపు జనసేన పార్టీ స్థాపించి రాజకీయాల్లో అడుగు పెట్టిన పవన్ కళ్యాణ్.. తన దైన శైలిలో ఇరు రంగాల్లో ముందుకు సాగుతున్నారు. వరస సినిమాలతో కెరీర్ లో ఫుల్ బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్.. రాజకీయ పార్టీ అధినేతగా ప్రజల సమస్యలపై తన గళాన్ని వినిపిస్తున్నారు. అంతేకాదు తన సొంత సంపద నుంచి

02

# 8న మోడీ, బైడన్ చర్చలు

(మొదటిపేజీ తరువాయి)

అవకాశముంది. 2026లో జీ20 సదస్సుకు అమెరికా అతిథ్యం ఇవ్వనుందని అమెరికా అధికార వర్గాలు గుర్తుచేశాయి.జీ20 సదస్సు మధ్యలో పలు ఇతర దేశాల అగ్రనేతలతోనూ బైడెన్ విడివిడిగా భేటీకానున్నారు. ఆయా దేశాలతో అమెరికా దౌత్య సంబంధాలతో పాటు అంతర్జాతీయ అంశాలపై ఆయన చర్చించ నున్నట్లు వైట్ హౌస్ వర్గాలు తెలిపాయి ప్రపంచంలో అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న వర్తమాన దేశాలు జీ20 దేశాల సమాఖ్యలో సభ్య దేశాలుగా ఉన్నాయి. సభ్య దేశాలు రొటేషన్ పద్ధతిలో ఒక్కో సంవత్సరం జీ20 సదస్సుకు ఆతిథ్యమిస్తున్నాయి. జీ20లో సభ్యత్వమున్న దేశాల్లో భారత్, అమెరికా, చైనా, రష్యా, జర్మనీ, ఫ్రాన్స్, బ్రెజిల్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, ది రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, సౌది అరేబియా, దక్షిణాఫ్రికా, బ్రిటన్, యూరోపియన్ యూనియన్, తుర్కియే దేశాలు ఉన్నాయి.ఢిల్లీలో జరిగే జీ20 సదస్సుకు బంగ్లాదేశ్‌తో పాటు ఈజిప్ట్, మారిషస్, నెదర్లాండ్స్, నైజీరియా, ఒమన్, సింగపూర్, స్పెయిన్, యూఏఈ దేశాలు అతిథులుగా హాజరుకానున్నాయి. జీ20 సదస్సు నేపథ్యంలో దేశ రాజధానిలో కనీవినీ ఎరుగని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# పాలిటెక్నిక్ విద్యలో నూతన శకం

**అందుబాటులోకి వచ్చిన ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు**

**నవ్యత, నాణ్యతల మేలుకలయిక, కనిష్ట ధరలు**

**పుస్తక ప్రచురణలో 66 మంది రచయితలు, సంపాదకుల బృందం**

**సిఎం మార్గనిర్దేశకత్వంతోనే ఇది సాధ్యమైంది: నాగరాణి**

పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థలో నూతన శకం ప్రారంభమైంది. మునుపెన్నడూ లేని విధంగా తొలిసారి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటి వరకు రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణా మండలి ఆమోదించిన పాఠ్యపుస్తకాలు లేవు. మరోవైపు పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం అయా బ్రాంచ్‌లలోని వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అనేక పుస్తకాలు అధిక ధరతో మార్కెట్ లో అందుబాటులో ఉన్నప్పటికీ విషయ పరిజ్ఞానం పరంగా వాటికి ఎటువంటి ప్రామాణికత లేకుండా పోయింది. నిజానికి పాలిటెక్నిక్ విద్యార్థులలో ఎక్కువ మంది గ్రామీణ నేపథ్యం కలిగినవారు. మరోవైపు ఆర్థికంగా వెనుకబడిన వారు కావటంతో పుస్తకాలను సమకూర్చుకోవటంలో ఇబ్బందులు పడుతూ వచ్చారు. ఈ పరిస్థితిని అధికమించే క్రమంలో సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణా మండలి ఛైర్మన్ చదలవాడ నాగరాణి కీలక నిర్ణయం తీసుకున్నారు. అవసరమైన పుస్తకాల ఎంపికలో విద్యార్థులు గందరగోళానికి గురవుతుండగా ఈ పరిస్థితికి ముగింపు పలుకుతూ, మండలి నేతృత్వంలో పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తమ అభ్యాసం కోసం వినియోగిస్తున్న వివిధ రకాల ప్రమాణిక రహిత పుస్తకాలకు ముగింపు పలికినట్లయ్యింది. పా ం ్య పుస్తకాల ముద్రణ కోసం సాంకేతిక విద్యా, శిక్షణా మండలి పెద్ద కసరత్తే చేసింది. అందుబాటులో ఉన్న విభిన్న అంశాలను పరిశీలించింది. పారామితులన్నింటినీ విశ్లేషించింది. తక్కువ ధరకు మంచి నాణ్యత గల పాఠ్య పుస్తకాలు, ప్రయోగశాల కరదీపికను సరఫరా చేయాలనే లక్ష్యంతో టెక్స్ట్‌బుక్స్ ప్రాజెక్ట్‌కు బీజం వేసింది. ఈ తరహా ప్రచురణల పరంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ మేధో వనరులతో ఈ సంవత్సరం మే నెలలో సమీక్ష నిర్వహించింది. పాఠ్యపుస్తకాలు, ప్రయోగశాల కరదీపికల ప్రచురణ కోసం తొలుత సాంకేతిక విద్యా శాఖ మంచి అధ్యాపక బృందాన్ని సిద్ధం చేసి వారి నుండి సంసిద్దతను తీసుకుంది. ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌ల నుండి ప్రయోగశాల కరదీపకలను సేకరించి జూన్ మొదటి వారంలో సీనియర్ అధ్యాపకులతో ఒక జాబితాను సిద్ధం చేసింది. మూడో వారంలో అయా సబ్జెక్టుల వారిగా ఎడిటోరియల్ కమిటీలు ఏర్పాటు అయ్యాయి. సాంకేతిక విద్యా శాఖ, రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణా మండలి అధికారులు సంయిక్తంగా పాఠ్యపుస్తకాలు, ల్యాబ్ మాన్యువల్స్ కు శాస్త్రీయ ఆకృతిని ఖరారు చేశారు. ఈ ఆకృతి విద్యార్థుల అభ్యాస ప్రక్రియను మరింత సౌకర్యవంతంగా తీర్చుదిద్దేలా ఉందా లేదా అన్న దానిని సరిచూసారు. రచయితలు, సంపాదకులు ఆ ఫార్మాట్‌లో పుస్తకాలను సిద్ధం చేశారు. ఫలితంగా విద్యార్థులలో వెలుగులు నింపేలా పాలిటెక్నిక్ విద్యలో కొత్త పరంపర ప్రారంభమైంది.

# బ్యాంకులకు చేరిన 93 శాతం 2 వేల నోట్లు

(మొదటిపేజీ తరువాయి)

బ్యాంకులకు భారీగా చేరుకున్నట్లు గణాంకాలు చెబుతున్నారు. రూ.3.32 లక్షల కోట్ల విలువైన అంటే రూ.2 వేల నోట్లలో 93 శాతం తిరిగి బ్యాంకుల వద్దకు వచ్చినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది.'బ్యాంకుల నుంచి అందిన డేటా ప్రకారం, ఆగస్టు 31, 2023 వరకు చెలామణిలో ఉన్న రూ. 2 వేల నోట్లలో రూ.3.32 లక్షల కోట్ల విలువైన 2 వేల రూపాయల నోట్లు బ్యాంకుల వద్దకు చేరాయి. మే 19, 2023 నాటికి చెలామణిలో ఉన్న మొత్తం రూ.2 వేల నోట్లలో 93 శాతం తిరిగి వచ్చాయి' అని ఆర్బీఐ తెలిపింది.ప్రస్తుతం చెలామణిలో ఉన్న రూ.2 వేల నోట్ల మొత్తం విలువ రూ.0.24 లక్షల కోట్లకు చేరినట్లు ఆర్బీఐ తెలిపింది. చెలామణి నుంచి బ్యాంకులకు తిరిగి వచ్చిన మొత్తం రూ.2 వేల నోట్లలో సుమారు 87 శాతం డిపాజిట్ల రూపంలో వచ్చాయని, మిగిలిన 13 శాతం ఇతర డినామినేషన్ల నోట్లతో మార్చుకున్నట్లు ప్రధాన బ్యాంకుల నుంచి సమాచారం వచ్చినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. రూ. 2 వేల నోట్లను మార్చుకునేందుకు సెప్టెంబర్ 30వ తేదీ వరకు సమయం ఉందని, అప్పటి వరకు అవి చెలామణిలోనే ఉంటాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్ పేర్కొంది. రూ. 2,000 కరెన్సీ నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు 2023 మే 19వ తేదీన రిజర్వ్ బ్యాంక్ ప్రకటించింది. బ్యాంక్ ఖాతాల్లోకి పింక్ నోట్ల డిపాజిట్ లేదా చిన్న నోట్లుగా మార్చుకోవడం 23 మే 2023 నుంచి ప్రారంభమైంది. ఇందుకు ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఆర్‌బీఐ గడువు ఇచ్చింది. అన్ని బ్యాంకుల శాఖలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెందిన 19 ప్రాంతీయ కార్యాలయాల్లో పెద్ద నోట్లను మార్చుకోవచ్చు. 2 వేల రూపాయల కరెన్సీ నోట్లను రిజర్వ్ బ్యాంక్ ఉపసంహరించుకుంది తప్ప రద్దు చేయలేదు. కాబట్టి, ఇప్పటికీ రూ. 2000 నోట్లు చట్టబద్ధమైన కరెన్సీగానే కొనసాగుతాయి. వాటిని బ్యాంక్‌ల్లో డిపాజిట్ చేయడంతో పాటు, అన్ని రకాల లావాదేవీల కోసం ప్రజలు ఉపయోగించవచ్చు. పెద్ద నోట్ల మార్పిడి పూర్తి ఉచితం, బ్యాంకులు ఎలాంటి ఛార్జీలు విధించవు.డిజిటల్ లావాదేవీలు పెరగడంతో రూ. 2000 నోట్ల వినియోగం తగ్గిందని కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి టీవీ సోమనాథన్ చెప్పారు. 2016 నవంబర్ 8వ తేదీన పెద్ద నోట్ల రద్దు ప్రకటన కేంద్ర ప్రభుత్వం, దేశంలో నోట్ల కొరతను పూరించడానికి అదే నెలలో కొత్తగా రూ. 2000 నోట్లను ప్రవేశపెట్టిందని చెప్పారు. వచ్చిన కొత్తలో ఈ నోట్లను విపరీతంగా వినియోగించారని, ఇప్పుడు ఆ ధోరణి తగ్గిందని వివరించారు. ఎలక్ట్రానిక్ లావాదేవీలు బాగా విస్తరించడాన్ని దృష్టిలో ఉంచుకుని, పెద్ద విలువ గల నోట్లను ప్రభుత్వం వెనక్కు తీసుకుంటోందని, ఇకపై ఆ నోట్లను తీసుకెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు.

# శివకుమార్ తో రేవంత్ భేటీ

**బెంగళూరు, సెప్టెంబర్ 2**



తెలంగాణ కాంగ్రెస్‌లో రాజకీయం వేడి పెరిగింది. బీఆర్ఎస్ అసంతృప్తుల చేరిక షర్మిల పార్టీ వీలనంతో హడావుడి మొదలైంది. తుమ్మలను కలిసి పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్‌రెడ్డి.. ఆ తర్వాత బెంగళూరు వెళ్లారు. నిన్న రాత్రి డీకే శివకుమార్‌తో భేటీ అయ్యారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు తనను కలిశాడని... తెలంగాణ రాజకీయ పరిణామాలపై చర్చించామని డీకే శివకుమార్ ట్వీట్ కూడా చేశారు. అయితే, వీరిద్దరి మధ్య ఏయే అంశాలపై చర్చ జరిగిందనేది హాట్ టాపిక్‌గా మారింది.రెండు రోజుల కింద వైఎస్ షర్మిల ఢిల్లీలో సోనియా గాంధీ, రాహుల్? గాంధీతో భేటీ అయ్యారు. కాంగ్రెస్‌లో వైఎస్?ఆర్టీపీ విలీనంపై చర్చించారు. దాదాపు అన్నీ ఓకే అయినా.. ఆమె పోటీ చేసే స్థానంపైనే క్లారిటీ రాలేదు. షర్మిల పాలేరు టికెట్ ?కోసం పట్టుబడుతున్నారు. కాంగ్రెస్?లో పార్టీ విలీనంపై గతంలో చాలాసార్లు ఆమె డీకే శివకుమార్?తో భేటీ అయ్యారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి, డీకే శివకుమార్ భేటీలోనూ... కాంగ్రెస్?లో షర్మిల పార్టీ విలీనం, దానికి సంబంధించిన విధివిధానాలపై చర్చించినట్లు సమాచారం. తుమ్మల నాగేశ్వర్?రావు చేరికపై కూడా డీకేతో రేవంత్‌రెడ్డి చర్చించారని వార్తలు వస్తున్నాయి. రేవంత్... సునీల్ కనుగోలుతోనూ సమావేశమైనట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. కాంగ్రెస్‌లో మొత్తంగా పాలేరు టికెట్‌పైనే పంచాయతీ నడుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ కండువా కప్పుకున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాలేరులో పోటీ చేసేందుకే ఆసక్తి చూపిస్తున్నారు. మరోవైపు... కాంగ్రెస్ ఆహ్వానం మేరకు పార్టీలో చేరబోతున్న తుమ్మన నాగేశ్వరరావు కూడా పాలేరుపైనే పట్టుబిగిస్తున్నారు. ఇక, కాంగ్రెస్‌లో తన పార్టీ వీలనం చేయబోతున్న వైఎస్ షర్మిల కూడా పాలేరులో పోటీకే మొగ్గు చూపుతున్నారు. ఈ ముగ్గురిలో పాలేరు టికెట్ ఎవరికి కేటాయిస్తారనేది తేలాల్సి ఉంది. దీనిపైనే రేవంత్‌రెడ్డి.. డీకే శివకుమార్‌తో భేటీ అయినట్టు తెలుస్తోంది. అయితే, పాలేరు టికెట్ ఎవరికి ఇవ్వబోతున్నారన్నది మాత్రం ఇంకా సస్పెన్స్‌గానే ఉంది.బెంగళూరు పర్యటన ముగించుకుని రేవంత్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్ వస్తారని గాంధీభవన్‌వర్గాలు చెప్తున్నాయి. రేవంత్‌రెడ్డి హైదరాబాద్ వచ్చాక.. డీకేతో ఏ విషయాలపై చర్చించారో తెలిసే అవకాశం ఉందంటున్నారు. పాలేరుపై క్లారిటీ వస్తే తుమ్మల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారని పాలేరులో బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉందని ఆయన వర్గీయులు చెప్తున్నారు. డీకే శివకుమార్‌తో భేటీ అయిన రేవంత్‌రెడ్డి తుమ్మలకు పాలేరు సీటుపై ఎలాంటి హామీ ఇచ్చారు. అనుచరులతో సమావేశమవుతున్న తుమ్మల ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు అనేది ఉత్కంఠగా మారింది.

# మీరు లేని లోటు తీర్చలేనిది

(మొదటిపేజీ తరువాయి)

ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదే అని చెప్పారు.సీఎం జగన్ ఇడుపులపాయలో వైఎస్ఆర్ నివాళులు అర్పించిన తర్వాత.. పులివెందులలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో పాల్గొనాల్సి ఉంది. కానీ రేపు లండన్ పర్యటనకు వెళ్తుండటంతో అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఇడుపులపాయ నుంచి నేరుగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు సీఎం జగన్.

## పవన్ చేసిన సాయాన్ని గుర్తు పెట్టుకున్న కౌలు రైతులు

(మొదటిపేజీ తరువాయి)

ఆపన్నులకు అండగా నిలుస్తూ భిన్నమైన రాజకీయ నేత అనిపించుకుంటున్నారు. ఇప్పటికే ఏపీలోని కౌలు రైతులకు అండగా నిలబడ్డారు. ఎంతో మంది అన్నదాత కుటుంబాలకు నేనున్నా అంటూ అండగా నిలిచారు. ఇంకా చెప్పాలంటే.. ఏపీలోని వివిధ జిల్లాలోని కౌలు రైతుల కోసం ముప్పై కోట్ల రూపాయలకు పైగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ సొంత డబ్బులను ఖర్చు చేసిన విషయం అందరికి తెలిసిందే. ముఖ్యంగా కౌలు రైతుల కుటుంబాల్లో ధైర్యం నింపేందుకు ఆత్మహత్య చేసుకున్న ఒకొక్క కౌలు రైతుల కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున పవన్ కల్యాణ్ ఆర్థిక సాయం అందజేశారు.అయితే పవన్ కల్యాణ్ చేసిన సాయాన్ని తెనాలి రూరల్ మండలం అత్తోట గ్రామ వాసులు గుర్తు పెట్టుకున్నారు. ఆయన సేవలకు గాను తమ అభిమానం తెలియజేసే విధంగా ప్రత్యేకంగా ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ కు వినూత్న రీతిలో పుట్టిన రోజున శు భాకాంక్షలు తెలియజేశారు. రైతులు తమకు తెలిసిన సాగుని గుర్తు చేసుకుంటూ వరి పొలంలో జనసేన లోగోను వేశారు. దాదాపు ఇరవై రోజుల పాటు శ్రమించి వరి నారును లోగోగా నాటి పెంచారు. సరిగ్గా జనసేనాని పుట్టిన రోజు నాటికి వరి పైరు కొద్దీగా పెరిగి జనసేన పార్టీ లోగో స్పష్టంగా కనిపిస్తుంది. పవన్ కల్యాణ్ కోసం.. అత్తోట రైతులు ఆ న్నా స్లోగన్ కూడా జత చేశారు. ఈ స్లోగన్ ను వరి నారుతోనే రాశి తమ అభిమానాన్ని ప్రకటించారు రైతులు.ఇందుకోసం రెండు రకాల వరి వంగడాలను వాటినట్లు రైతులు తెలిపారు. కాలా బట్టీ, మైసూర్ మల్లిక వరి వంగడాలను వినయోగించామన్నారు. అయితే లోగోలో ఉన్న వరి పైరును పండించి, ధాన్యం వచ్చిన తర్వాత బియ్యాన్ని తీసి పవన్ కల్యాణ్ కు పంపించనున్నట్లు రైతులు తెలిపారు. సాధారణంగా ఈ రెండు రకాలు వరి నాట్లు నాటు విత్తనాలను ఉపయోగించారు. గత కొంతకాలంగా అత్తోట రైతులు నాటు వరి విత్తనాలనే సాగుకు వినియోగిస్తున్నారు. ఈక్రమంలోనే పవన్ కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రైతులు వినూత్న రీతిలో శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ లోగో స్థానిక రైతులను ఆకట్టుకుంది.

# అక్కను అందుకే చంపేశాం

**ఒంగోలు, సెప్టెంబర్ 2**

జగిత్యాల జిల్లాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దీప్తి కేసును పోలీసులు ఛేదించారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన ఈ కేసు అనేక మలుపులు తిరిగింది. చివరకు హంతకులు దీప్తి చెల్లి, ఆమె ప్రియుడే హంతకుడని తేల్చారు. దీప్తి సోదరి చందన, ఆమె ప్రియుడిని వారికి సహకరించిన మరో వ్యక్తిని పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్నారు. వారిని రహస్య ప్రాంతంలో విచారించారు. ఏపీలోని ప్రకాశం జిల్లా ఒంగోలులో ఈ ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. మొదటి నుంచి ఈ కేసులో సోదరిపైనే అనుమానం ఉండేది. అయితే హత్య జరిగిన రెండోరోజు తమ్ముడికి ఫోన్ చేసిన చందన... తనకు ఎలాంటి పాపం తెలియదని కన్నీళు పెట్టుకుంది. దీంతో అసలు హంతకుడు ఎవరు అనే సస్పెన్షన్ కొనసాగింది. చివరకు పోలీసులు తమ స్టైల్‌లో విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సరిగ్గా అక్క చనిపోయిన రోజే సోదరి కనిపించకపోవడంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు సాగించారు. తెల్లవారుజామున బస్టాండులో ప్రియుడితో కనిపించడం సైతం అనుమానాలను బలపరిచింది. చివరకు అదే నిజమైంది.

హైదరాబాద్‌లో బీటెక్ చదివిన చందన... తన కాలేజీలో సీనియర్ వ్యక్తిని ప్రేమించింది. పెళ్లి కూడా చేసుకుందామని అనుకుంది. విషయాన్ని అక్క అయిన దీప్తికి చెప్పింది. చెల్లి చందన ప్రేమ సంగతి తెలుసుకున్న అక్క దీప్తి విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. ఆ వ్యక్తి వేరే మతస్తుడు కావడంతో కుటుంబ సభ్యులు చందన ప్రేమ పెళ్లికి అంగీకరించలేదు. విషయంపై చర్చలు నడుస్తుండగానే వేరే బంధువులు ఇంటికి వెళ్లారు వాళ్ల పేరెంట్స్. ఇంట్లో దీప్తి, చందన మాత్రమే ఉన్నారు. తన ప్రేమ పెళ్లికి అక్క దీప్తియే అడ్డంకిగా ఉందని మెయిన్ విలన్ అవుతుందని భావించింది చందన. అక్క అడ్డుతొలగించుకునేందుకు డిసైడ్ అయింది. లిక్కర్ తెచ్చుకోవడానికి అని చెప్పి వెళ్లి చందన.. తన ప్రియుడిని ఇంటికి పిలిచింది. ఇలా వచ్చిన వాళ్లిద్దరు దీప్తిని చంపేసి అక్కడి నుంచి ఎస్కేప్ అయినట్టు పోలీసులు చెబుతున్నారు. చందన, ఆమెప్రియుడు దీప్తిని చంపడంలో, అక్కడి నుంచి ఎస్కేప్ అవ్వడంలో కొందరి బంధువులు, డ్రైవర్ పాత్ర ఉన్నట్టు పోలీసులు తేల్చారు. వారిని కూడా అదుపులోకి తీసుకొని విచారించారు.

ఏపీకి చెందిన బంక శ్రీనివాస్ రెడ్డి, మాధవి దంపతులు 25 ఏళ్ల కిందటే కోరుట్లకు వచ్చి భీముని దుబ్బలో స్థిరపడ్డారు. శ్రీనివాస్ రెడ్డి ఇటుక బట్టీ వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ దంపతులకు ఓ కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కూతురు 24 ఏళ్ల దీప్తి సాఫ్ట్ వేరఇంజినీర్. కాగా, కోరుట్లలోనే ఉంటూ ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోం చేస్తుంది. రెండో కూతురు చందన బీటెక్ పూర్తి చేసింది. ఇంటి వద్దే ఉండగా, కుమారుడు బెంగళూరులో డిగ్రీ చదవుతున్నాడు.శ్రీనివాస్ రెడ్డి, మాధవి దంపతులు సోమవారం రోజు ఉదయం హైదరాబాద్ లోని బంధువుల గృహ ప్రవేశానికి వెళ్లారు. కుమారుడు బెంగళూరులో చదువుకుంటుండగా.. ఇంట్లో అక్కాచెల్లెళ్లు దీప్తి, చందన మాత్రమే ఉన్నారు. ఆరోజు రాత్రి 10 గంటల వరకు అక్కాచెల్లెళ్లతో తల్లిదండ్రులు ఫోన్ లో మాట్లాడారు. ఆలస్యమైందని, మరుసటి రోజు వస్తామని తల్లిదండ్రులు చెబితే దీప్తి, చందన సరే అన్నారు. మరుసటి రోజు ( మంగళవారం) ఉదయం ఓ కూతురి నెంబర్ కు శ్రీనివాస్ రెడ్డి కాల్ చేశాడు. ఆమె లిఫ్ట్ చేయడం లేదని మరో కూతురు నెంబర్ కాల్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో వారికి అనుమానం కలిగింది. పెద్ద కూతురు దీప్తి ఫోన్ లిఫ్ట్ చేయలేదు. చిన్న కూతురు చందన ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో పక్కింటి వాళ్లకు ఫోన్ చేసి ఇంట్లో చూడాలని అడిగారు. మధ్యాహ్నం ఓ మహిళ వెళ్లి చూడగా తలుపు బయట నుంచి గొళ్లెం పెట్టి ఉంది, లోపలికి వెళ్లి చూడగా చిన్న కూతురు చందన కనిపించలేదు. పెద్ద కూతురు దీప్తి సోఫాలో కనిపించింది. భయంతో స్థానికులను పిలవగా వాళ్లు వచ్చి చూసి దీప్తి అప్పటికే చనిపోయి ఉందని నిర్ధారించుకున్నారు. పోలీసులతో పాటు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.మెట్ పల్లి డీఎస్పీ వంగ రవీందర్ రెడ్డి, సీఐ లక్ష్మీ నారాయణ, ఎస్సై కిరణ్ కుమార్, చిరంజీవి అక్కడికి వెళ్లి పరిశీలించారు. వంట గదిలో వోడ్కా, బ్రీజర్, వెనిగర్, నిమ్మకాయలు, స్నాక్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రాత్రి అక్కాచెల్లెళ్లు మద్యం సేవించారని అనుకున్నారు. కానీ తెల్లవారుజామున అక్క సోఫాలో చనిపోయి కనిపించగా, చెల్లెలు ఓ యువకుడితో నిజామాబాద్ వెళ్లే బస్సు ఎక్కినట్లు సీసీటీవీలో రికార్డ్ అయింది. తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. తాను అక్కను చంపలేదంటూ సోదరుడు సాయికి రెండో అక్క చందన వాయిస్ మెస్సేజ్ చేసినట్లు సర్క్యులేట్ అయింది. మరోవైపు దీప్తి శరీరంపై గాయాలు ఉన్నాయని వైద్యులు తెలిపారు. దాంతో ఆమెపై దాడి చేసి హత్య చేసింది ఎవరు, ఆమె చెల్లెలు చందన అదే సమయంలో ఇంటి నుంచి ఎందుకు వెళ్లిపోయిందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరకు చంపింది ఎవరో కాదు సొంత చెల్లి, ఆమె ప్రియుడే ఈ ఘోరానికి పాల్పడినట్టు తేల్చారు పోలీసులు

# స్లీప్ మోడ్‌లోకి ప్రజ్ఞాన్ రోవర్

(మొదటిపేజీ తరువాయి)

ప్రజ్ఞాన్ తన పరిశోధనలను కొనసాగించనుంది. లేదంటే భారతదేశపు ప్రతినిధిగా చంద్రుడిపై శాశ్వతంగా ఉండిపోనుంది. ఇప్పటి వరకు రోవర్ సేకరించిన డేటాను ఇస్రో విశ్లేషణ చేస్తోంది.

# జిల్లాకు 12,570 ఈవీఎంలు రాక..



**ఈవీఎంలను జాగ్రత్తగా భద్రపరచాలి**

**ఈవీఎం బాక్స్ లను తనిఖీ చేసిన కేతన్ బర్గ్..**

**అనంతపురం,(ప్రజా తపన )సెప్టెంబర్ 02**

జిల్లాకు కొత్తగా 12,570 ఈవీఎంలు వచ్చాయని, నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ లోని గోడౌన్ లలో ఈవీఎం బాక్స్ లను జాగ్రత్తగా భద్రపరచాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ లో జిల్లాకు కొత్తగా వచ్చిన ఈవీఎంలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు డిఆర్ఓ గాయత్రీదేవి, ఆర్డీవో మధుసూదన్, పలువురు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీఎంలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అందరి సమక్షంలో ఆయా ఈవీఎం గోదాము గదుల తలుపుల సీళ్లను జాయింట్ కలెక్టర్ తీయించారు. ఆ తర్వాత లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలతో పాటు గదులను, భద్రత చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎంలను భద్రపరుస్తున్న తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం బెంగళూరులోని బెల్ కంపెనీ నుంచి అనంతపురం జిల్లాకు కొత్తగా 12,570 ఈవీఎంలను పంపించిందన్నారు. అందులో 7,070 బ్యాలెట్ యూనిట్స్, 5,500 కంట్రోల్ యూనిట్స్ ఉన్నాయన్నారు. బెంగళూరు నుంచి శనివారం ఉదయం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ కు ఈవీఎంలు చేరుకున్నాయన్నారు. ఈవీఎంలను గోడౌన్లో పటిష్ట బందోబస్తు మధ్య భద్రపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, వైఎస్ఆర్సీపీ నాయకులు కెవి రమణ, కోదండరాం, టిడిపి నాయకులు పవన్ కుమార్, బిజెపి నాయకులు ఈశ్వర ప్రసాద్, బీఎస్పీ నాయకులు హరిప్రసాద్, ఎన్నికలు విభాగం సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

# డా. వైయస్ ఆర్ 14వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్సీ, మార్క్ఫెడ్ చైర్మన్..

**నంద్యాల (ప్రజా తపన )సెప్టెంబర్ 02 :**



పట్టణం లో ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసం నందు ఘనంగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతివేడుకలు శనివారం నిర్వహించారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్సీ ఇషాక్ భాష, రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, ఆయన చిత్రమటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్ సాయిబాబా నగర్ చమకాలువ సెంటర్లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా నేడు ఆయనకు నివాళులు అర్పించడం జరిగింది ముఖ్యంగా సంక్షేమ పథకాలు అంటే గుర్తుకొచ్చేది ఆయన. బడుగు బలహీన వర్గాలకు గూడునిచ్చి ఫించనుతో వారికి ఆకలి తీర్చాడు. ఆరోగ్యశ్రీతో ఎందరికో పునర్జమ్మ అందించాడు. ప్రజల హితం కోరిన వైఎస్ రాజశేఖరరెడ్డి మహానేత అయ్యారు. చెదరని చిరునవ్వుతో ప్రతి పేదవాడిని పలకరించే రాజన్న.. కుటుంబ సభ్యులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలను శోక సంద్రంలో ముంచుతూ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయి 14 సంవత్సరాలు గడిచిపోయాయి. తాను ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి ఎంతో నిజాయతీగా, నిబద్ధతతో కృషి చేసిన వ్యక్తి వైఎస్సార్. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం కల అనుకుంటే.. దాన్ని సైతం ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి వారి కలను నిజం చేశారు. ఉన్నత చదువులు కొనలేమని భావించిన సరస్వతీ పుత్రులకు ఫీజు రీయింబర్స్ మెంట్ వరం కల్పించిన ఘనుడు వైఎస్సార్. నిరుపేద ముస్లిం యువతకు విద్యా ఉద్యోగావకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం. పండుటాకులకు పింఛను ఇచ్చి వారి ఆకలి తీర్చారు. తినే అన్నం మెతుకుల్లో, ఆయన కట్టించిన ఇళ్లలోనూ, తమకు పునర్జన్మ ప్రసాదించిన రాజశేఖరుడిని తలుచుకుని నేటికీ ప్రజలు కన్నీళ్లు పెడుతున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, ఫుడ్ ప్రాసెసింగ్ చైర్మన్ కల్లూరి రామలింగారెడ్డి, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి రాష్ట్ర దృశ్యకళలా డైరెక్టర్ సునీత అమృత రాజ్, రాష్ట్రఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు,

మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి , జేఏసీ కన్వీనర్లు సాయిరాం రెడ్డి, దాల్మిల్ అమీర్, సలముల్లా,నంద్యాల వైసీపీ జిల్లా జనరల్ సెక్రెటరీ రైల్వే శ్రీనివాసులు, జిల్లా వైఎస్ఆర్సిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ,ఎస్టి సెల్ శంకర్ నాయక్, కౌన్సిలర్స్, వార్డు ఇన్చార్జిలు, కోఆప్షన్ సభ్యులు, వైసిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహానేత డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి ఘన నివాళి..

**అనంతపురం ( ప్రజా తపన )సెప్టెంబర్ 2**




ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ
దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి 14 వర్ధంతిని పురష్కరించుకుని స్థానిక 2వ రోడ్డు నందు వై.యస్.ఆర్.సి. పార్టీ కార్యాలయం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అనంతపురము శాసన సభ సభ్యులు అనంత వెంకట రామి రెడ్డి అనంతపురము పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ , నగర పాలక మేయరు, అనంతపురము వై.యస్.ఆర్.సి. పార్టీ అధ్యక్షులు పాల్గొని, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలతో ఘన నివాళులు అర్పించారు, అనంతరం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలతో పిల్లల నుండి పడు ముసలివారి వరకు సంక్షేమ సారథిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి బౌతికంగా మనకు దూరం ఉన్నా, వారి పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని, ఆ నవ్వులను రాష్ట్ర ప్రజలందరికీ అందించాలని ఆశయాలను, తనయుడు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ముందుకు తీసుకువెళ్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో నగర పాలక డిప్యూటి మేయర్లు, వివిధ కార్పోరేషన్ డైరెక్టర్లు, చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో అనిల్ యాదవ్...

**నెల్లూరు, సెప్టెంబర్2 :**

నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు మాజీ మంత్రి అనిల్. విజయం సంగతి తర్వాత ముందు ఆయన వైసీపీ టికెట్ తెచ్చుకుంటే చాలు అని వైరి వర్గాలు సెటైర్లు వేస్తున్నాయి. మాజీ మంత్రి నారాయణ మళ్లీ నెల్లూరు సిటీ నుంచి టీడీపీ తరపున బరిలో నిలవబోతున్నారు. అంటే ప్రత్యర్థి బలం అంచనా వేసేందుకు అనిల్ కి ముందుగానే అవకాశం దొరికింది. గతంలో అనిల్, నారాయణ ఆర్థిక బలం ముందు సరిపోకపోవచ్చు కానీ, ఇప్పుడు వైసీపీ అధికారంలో ఉంది, అందులోనూ అనిల్ కూడా మంత్రిగా కొన్నాళ్లు పనిచేశారు. ఇప్పుడు పరిస్థితి మరీ అంత తీసికట్టుగా ఉంటుందని అనుకోలేం. నారాయణకు పోటీగా అనిల్ కూడా ఆర్థిక వనరులు సమకూర్చుకునే అవకాశాన్ని కొట్టిపారేయలేం. అనిల్ కి కలిసొస్తున్న మరో అంశం నారాయణ కుటుంబం గొడవలు. ఇటీవల నారాయణ తమ్ముడి భార్య సోషల్ మీడియాలో చేసిన తీవ్ర ఆరోపణలు, నారాయణపై హైదరాబాద్ లో ఇచ్చిన పోలీస్ కంప్లయింట్లతో ఆ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఆమె మానసిక ఆరోగ్యంపై నారాయణ వర్గం తీవ్ర ఆరోపణలు చేసినా.. ఎంతో కొంత ఇమేజ్ డ్యామేజీ అయిందనేది మాత్రం వాస్తవం. అయితే నారాయణను ఎదుర్కోడానికి ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదిలిపెట్టకూడదని అనుకుంటున్నారు అనిల్. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనిల్, నెల్లూరు సిటీ ప్రజలకు బాగా దగ్గరగా ఉండేవారు. మంత్రి పదవి వచ్చిన తర్వాత ఆయనకు బాగా గ్యాప్ వచ్చింది. గతంలో ఆయనతో ఉన్నవారు చాలామంది ఇప్పుడు ఆయన వర్గం కాదు. దీంతో తనతో ఉన్నవారితోటే అనిల్ ఇప్పుడు రాజకీయం చేయాల్సిన పరిస్థితి. తాజాగా ఆయన ప్రతి వారం నెల్లూరు నగర నియోజకవర్గంలో రాజన్న గుండె భరోసా పేరుతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ప్రతి డివిజన్ లో ఈ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, పేద ప్రజలకు పరీక్షలు చేయిస్తున్నారు. అవసరం అయినవారికి వైద్యసహాయం కూడా చేయిస్తున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కూడా గతంలోకంటే ఎక్కువ హుషారుగా చేస్తున్నారు అనిల్. అనిల్ కి ఇక్కడ మరో సమస్య ఉంది. సొంత పార్టీలోనే నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ వర్గం ఆయన్ను వ్యతిరేకిస్తోంది. ఆయనకు ఎమ్మెల్యే టికెట్ రాకుండా ప్రయత్నాలు జరుగుతున్నాయని అంటున్నారు. అయితే టికెట్ వచ్చినా, రాకపోయినా, గెలిచినా, గెలవకపోయినా తానెప్పుడూ జగన్ మనిషినే అని చెప్పుకుంటారు అనిల్. ప్రత్యర్థి పార్టీల నేతలకంటే, సొంత పార్టీలోని అసమ్మతే ఇప్పుడు అనిల్ ని ఎక్కువగా ఇబ్బంది పెడుతోంది. దాదాపుగా అనిల్ కి నెల్లూరు జిల్లాలో ఆశించిన సపోర్ట్ దొరకడం లేదు. మంత్రి కాకాణి కూడా అంటీ ముట్టనట్టుగానే ఉంటున్నారు. నెల్లూరు ఎంపీగా పోటీ చేయాలనుకుంటున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా రూప్ కుమార్ వర్గాన్ని దగ్గరకు తీస్తున్నారే కానీ, అనిల్ ని సపోర్ట్ చేయడం లేదు. ఈ దశలో అనిల్ విజయం మరీ అంత సులభం అనుకోలేం. అయితే పార్టీ కోసం నాయకులంతా ఒక్కటవ్వాలని జగన్ ఆదేశిస్తే మాత్రం ఈ కలహాలు తగ్గే అవకాశముంది. ఈ గొడవలన్నిటినీ పరిష్కరించుకుంటేనే అనిల్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే అవుతారు.

# తిరుమలలో మరో చిరుత

**తిరుపతి, సెప్టెంబర్ 2:**

తిరుమలలో చిరుతపులుల సంచారం కొనసాగుతూనే ఉంది. వాటిని పట్టుకొని బంధిస్తున్నప్పటికీ... ఒక్కొక్కటిగా సీసీ కెమెరాలకు చిక్కుతున్నాయి ముఖ్యంగా తిరుమల నడక మార్గం, మెట్ల మార్గంలో ఓ చిన్నారి చిరుత దాడికి గురై చనిపోయినప్పటి నుంచి టీటీడీ అధికారులు మరింత అప్రమత్తం అయ్యారు. నడక మార్గంలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి మరీ చిరుతలు, ఇతర అడవి జంతువుల కదలికలను పసిగడుతోంది. ఇక శేషాచలం కొండల్లో చేపట్టిన ఆపరేషన్ చిరుత సక్సెస్ అయిన విషయం అందరికీ తెలిసిందే. ఇలా ఇప్పటి వరకు మొత్తం నాలుగు చిరుతలను అటవీ శాఖ అధికారులు బంధించారు. అయితే ఇంతటితో చిరుతల సంచారం ఆగిపోయినట్టేనని అంతా సంతోష పడ్డారు. కానీ ఆ సంతోషం ఎంతో కాలం నిలవలేదు. తాజాగా మరో చిరుత ట్రాప్ కెమెరాల కంట పడింది. అలిపిరి నడక మార్గంలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలో మరో చిరుత సంచారాన్ని టీటీడీ అధికారులు గుర్తించారు. నరసింహ స్వామి ఆలయం సమీపంలో చిరుత కనిపించింది. చిరుతను బంధించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ ఆలయ ఈఓ ధర్మారెడ్డి తెలిపారు. అలాగే నడక మార్గంలో ఈనెల 5వ తేదీ నుంచి ఊతకర్రలను అందించే ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అలిపిరి దగ్గర కర్రలను ఇచ్చి.. నరసింహ స్వామి ఆలయం వద్ద వాటిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని అన్నారు.

# రాజమండ్రి ఎంపీపై చెల్లుబోయిన గురి

**రాజమండ్రి, సెప్టెంబర్ 2:**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో గుబులు మె?దలైందా? ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైసీపీదే గెలుపు అంటూ అనేక సర్వేలు తేటతెల్లం చేశాయి. దీంతో వైసీపీ వచ్చే ఎన్నికల్లో గెలుపు తమదేనని ధీమాగా ఉంది. ఆ సర్వేలను బేస్ చేసుకుని ఏకంగా సీఎం వైఎస్ జగన్ వైనాట్ 175 అంటున్నారు. ఇంతలో ఇండియా టుడే- సీ ఓటర్ సర్వేలో గూబ గుయ్ మనేలా ఫలితాలు వెలువడ్డాయి. ఇప్పటికప్పుడు ఎన్నికలు జరిగితే టీడీపీ 15 నుంచి 20 పార్లమెంట్ స్థానాల్లో టీడీపీ గెలుపొందుతుందని స్పష్టం చేసింది. దీంతో వైసీపీలో కలవరపాటు మె?దలైంది. వైసీపీ అధిష్టానం ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గంపై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న ఎంపీలు మళ్లీ టికెట్ ఇస్తే గెలుస్తారా?లేకపోతే అసెంబ్లీకి పంపాలా? ఇప్పటికే అనేక మంది ఎంపీలు అసెంబ్లీ బరిలో నిలవాలని చూస్తున్నారు..? అలాంటి వారికి ప్రత్యామ్నాయం ఏంటి? ఎంపీలు అత్యధికంగా ఉండబట్టే ఢిల్లీలో చక్రం తిప్పుతున్నాం. వచ్చే ఎన్నికల్లో ఎంపీల సంఖ్య పడిపోతే ఢిల్లీలో మనలను పట్టించుకునే నాదుడే ఉండడు అని వైసీపీ అధిష్టానంలోని పెద్దలు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఎంపీ అభ్యర్థులపై గట్టి కసరత్తు పెట్టాలని వైసీపీ హైకమాండ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇకపోతే రాజకీయంగా చైతన్యవంతం అయిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఎంపీ అభ్యర్థులపై వైసీపీ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. రాజమహేంద్రవరం లోక్సభ అభ్యర్థిపై చాలా పెద్ద కసరత్తే చేస్తోందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. రాజమహేంద్రవరం ప్రస్తుత ఎంపీ మార్గాని భరత్ రామ్ వచ్చే ఎన్నికల్లో రాజమహేంద్రవరం సిటీ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. పైకి అధిష్టానం పోటీ చేయమంటే ఎంపీగా బరిలోకి దించుతానని పైకి చెప్తున్నప్పటికీ లోలోన మాత్రం అసెంబ్లీకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం పార్లమెంట్ సెగ్మెంట్పై వైసీపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. గత ఎన్నికల్లో ప్రయోగాత్మకంగా బీసీ(గౌడ) సామాజిక వర్గానికి చెందిన మార్గాని భరత్ రామ్ను బరిలోకి దించింది. ఆ ప్రయోగం సక్సెస్ అయ్యింది. అయితే ఈసారి వ్యూహాత్మకంగా శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని బరిలోకి దించాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందులోనూ వచ్చే ఎన్నికల్లో రాజమహేంద్రవరం లోక్సభ నియోజకవర్గం నుంచి బీసీ శెట్టిబలిజ అభ్యర్థిని బరిలోకి దించే యోచనలో వైసీపీ అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో శెట్టిబలిజ సామాజిక వర్గంలో గట్టి పట్టున్న నాయకులు రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణలు. వైసీపీలో ఇద్దరూ హేమాహేమిలే. అంతేకాదు ఇరువురు ప్రాతినిధ్యం వహిస్తుంది కూడా డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం నియోజకవర్గం నుంచే. అయితే 2024 ఎన్నికల్లో టికెట్ విషయంలో ఈ ఇద్దరు నేతల మధ్య పోరు నడుస్తోంది. ఇంకా చెప్పాలంటే ఇరువురు మధ్య ఒక మినీ యుద్ధమే నడుస్తుందని చెప్పాలి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేరుగా రంగంలోకి దిగి బుజ్జగించినా ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం రామచంద్రాపురం టికెట్ బంతి వైఎస్ జగన్ కోర్టులోనే ఉంది. అటు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఇటు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణలు ఇద్దరూ వైఎస్ జగన్కు అత్యంత సన్నిహితులు కావడంతో ఎవరిని బుజ్జగించాలి..ఎవరిని ఎక్కడ అడ్జస్ట్ చేయాలి అనేదానిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎక్సర్సైజ్



చేసినట్లు తెలుస్తోంది,అటు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఇటు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణల పంచాయతీకి ఫుల్ స్టాప్ పెట్టేందుకు వైసీపీ అధిష్టానం ఒక కొత్త ప్రపోజల్ తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణను రాజమహేంద్రవరం లోక్సభ టికెట్ ఇవ్వాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అసలే మంత్రి. అందులోనూ బీసీ సామాజిక వర్గంలో మంచి పట్టున్న నాయకుడు. వైఎస్ జగన్కు అత్యంత ఆప్తుడు కావడంతో ఆయనను రాజమహేంద్రవరం పార్లమెంట్ బరిలో దించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. రామచంద్రాపురం ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ తనయుడుకి ఇస్తారని తెలుస్తోంది. అప్పుడు ఇద్దరి మధ్య ఎలాంటి విభేధాలు లేకపోగా పార్టీలో అసమ్మతి పోతుందని భావిస్తోంది. వేణును ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దించితే గెలుపు మరింత ఈజీ అవుతుందని అధిష్టానం భావిస్తోంది. మరి ఈ ప్రపోజల్ ఎంత వరకు సక్సెస్ అవుతుంది..? అసలు పట్టాలెక్కుతుందా? లేకపోతే మంత్రి వేణు, ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ల మధ్య రాజీకి వేరే అస్త్రం ఏమైనా ఉపయోగించనుందా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## ఉద్యమాల గడ్డపైన ముదిరాజుల ఉద్యమం

### ముదిరాసులకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలంటు డిమాండ్

**సంగారెడ్డి**
సంగారెడ్డి జిల్లా పఠాన్ చేరులో ముదిరాజుల నిరసన రోజురోజుకు జగడంలా ముదురుతోంది. పఠాన్ చేరు ఎమ్మెల్యే టికెట్టు నీలం మధు ముదిరాజుకు కేటాయించాలంటూ శనివారం హైదరాబాద్ మెదక్ జాతీయ రహదారిపై గుమ్మడిదల మండలం అన్నారంలో బైఠాయించి నిరసన తెలిపారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే టికెట్లు, కార్పొరేషన్ తో పాటు మంత్రి పదవులు ఇచ్చి మాకు రాజకీయ పాలు పంచాలంటూబీఆర్ఎస్ పార్టీని డిమాండ్ చేసారు. నియోజకవర్గ పరిధిలోని కాకుండ ఇతర నియోజకవర్గాల్లో కూడ ప్రతినిధ్యం ధర్నాలు, రాస్తారోకోలు, వినతిపత్రాలు,ఇస్తూ వారి ఉద్యమాన్ని ముందుకు కొనసాగిస్తామని అన్నారు. రాష్ట్రంలో 60 లక్షల ముదిరాజులున్న ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వకపోవడంపై మా జాతిచేసిన తప్పేంటని ప్రశ్నించారు.

## ఇద్దరు గంజాయి స్మగ్లర్లు అరెస్టు

**ఎల్బీనగర్**
రాచకొండ పోలీసులు ఇద్దరు అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. శనివారం తెల్లవారు జాము పోచంపల్లి పోలీసు పరిధిలోని జూలూరు క్రాస్ రోడ్డు దగ్గర నిందితులను పట్టుకున్నారు. నిందితులు దేవరాజ్, సచిన్ లు విశాఖపట్నం అరకు నుంచి గంజాయిని కారులు హైదరాబాద్ కు తరలిస్తున్నారు. జూలూరు క్రాస్ రోడ్డు దగ్గర రాగనే కారును వెనక్కి పంపించారు. మరో వాహనం కోసం ఎదురు చూస్తున్న క్రమంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఇద్దరు నిందితులు ఇంతకుముందు గంజాయి కేసులలో వున్నవారే. ఇద్దరినుంచి 70 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

## ఎమ్మెల్యే అర్ధ నగ్న ప్రదర్శన

**జనగాం**
జనగాం ఏమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆర్ టీసీ చౌరస్తా లో అర్ద నగ్న ప్రదర్శన చేసారు. సొంత పార్టీకి చెందిన దళిత కార్యకర్తల పైన కేసులు పెట్టిస్తున్న పళ్ళ రాజేశ్వర్ రెడ్డి కి ఇప్పటికైనా జ్ఞానోదయం కావాలని డిమాండ్ చేసారు. అంబేద్కర్ సాక్షిగా అర్థనగ్న ప్రదర్శనకు దిగారు. అక్రమ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేసారు.

## పొంగులేటికి ధన్యవాదాలు

### తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం**

నా చిరకాల మిత్రులు.... ఏ రంగంలో ఉన్న అలానే ఉన్నా. నన్ను అహ్వానం కోసం వచ్చినందుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బు అన్నారు. రాజకీయ జీవితం స్వార్థం కోసం, కుటుంబం కోసం కాకుండా, ప్రజలు జీవితాలు మెరుగు పడటం కోసం. జిల్లా ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటూ జిల్లా సర్వతోముఖ అభివృద్ధి కి కృషి చేశా. 40 సంవత్సరాలు ఒక తపస్సు లాగా చేశా. గోదావరి జలాలు నా కళ్లతో చూడాలని అనుకున్నారు. అనీళ్ల తరువాత రాజకీయ జీవితం ముగిస్తాను. అందుకే పోటి చేస్తానని అన్నారు.

## ఉద్రిక్తతంగా కాంగ్రెస్ భేటీ

**వరంగల్**

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మీసం మెలేయగా, మరో నేత ఇనగాల వెంకట్రామ్రెడ్డి తొడకొట్టడం, ఇరువర్గాల కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు, వెరసి హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఉద్రిక్తత నెలకొంది. మండలం అగ్రంపహాడ్లోని జరిగిన సమావేశానికి పార్టీ వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జ్ రవీంద్ర ఉత్తమ్రావు దల్వీ హాజరయ్యారు.
సమావేశం ప్రారంభంకాగానే మాజీ ఎమ్మెల్సీ కొండా, పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఇనగాల వెంకట్రామ్రెడ్డి వర్గీయులు.. పోటాపోటీ నినాదాలు చేశారు. పీసీసీ సీనియర్ వైస్ప్రెసిడెంట్ శోభారాణి కలగజేసుకుని వ్యక్తిగత నినాదాలు చేయొద్దని.. పార్టీ నినాదాలు, జాతీయ నేతల నినాదాలు చేయాలని చెప్పినా ఫలితం కనిపించలేదు. నినాదాలు చేస్తే పంపిస్తామని చెప్పినా కార్యకర్తలు శాంతించలేదు. దీంతో మధ్యలోనే దల్వీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడి వెళ్లిపోయారు.

## కుక్కునూరు లో వైఎస్సార్ వర్ధంతి

**ఏలూరు**

కుక్కునూరు మండల కేంద్రంలో 14వ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ అభిమానులు కార్యకర్తలు నాయకులూ పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ కుచర్లపాటి నరసింహారాజు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి రైతు బాంధావుడు ఆరోగ్య శ్రీ రూపకర్త అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినారు ప్రజల గుండెల్లో స్థిరస్తాయిగా నిలిసి పోయిన మహానేత వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి అని అలాంటి నాయకుడు మన మధ్యలో లేకపోవడం ఎంతో బాధాకరం అని ఆయన అన్నారు.
ఈకార్యక్రమంలో నాయకులూ ,కార్యకర్తలు అభిమానులు మరియు గృహ సారథులు సచివాలయ కన్వీనర్లు వార్డ్ మెంబర్లు భూత్ కన్వీనర్లు పాల్గొని వైఎస్ఆర్ గారికీ నివాళులు అర్పించారు

# కరెంట్ కోతలతో ఉక్కపోతలు

**విజయవాడ, సెప్టెంబర్2:**

తగినంతగా వర్షాలు పడకపోవడం.. పెద్ద ఎత్తున కరెంట్ కోతల్ని అమలు చేస్తూండటంతో.. ఏపీలో అప్రకటిత కరెంట్ కోతలు అమలవుతున్నాయి. లోడ్ రిలీఫ్ పేరిట గ్రామీణ ప్రాంతాల్లో కరెంట్ కోతలు అమలు చేస్తూండటంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. ఓ వైపు పెరిగిన ఉష్ణోగ్రతలు మరోవైపు కరెంట్ కోతలతో ఏపీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిరోజులుగా వేళాపాళా లేకుండా విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. దీంతో ఇంట్లో ఉక్కపోత.. బయటకు వెళ్లాలంటే వడగాడ్పుల భయంతో ప్రజలు ఇబ్బంది పుడతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాత్రి వేళల్లో కరెంటు పోవడంతో చిన్న పిల్లలు, వృద్ధులు నిద్ర లేక ఒత్తిడికి గురవుతున్నారు. కోతలు అమలు చేస్తున్నట్లు డిస్కంలు ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు. అయినా కోతలు సర్వసాధారణమయ్యాయి. దీనికి సాంకేతిక సమస్యలే అంటూ కారణాలు చెబుతున్నారు విద్యుత్ అధికారులు. డిమాండుకు అనుగుణంగా విద్యుత్‌ను సమకూర్చుకోవడంలో వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోడానికి అనధికారిక కోతలకు 'సాంకేతిక సమస్య' ముద్ర వేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. దీంతో పలు చోట్ల ప్రజలు ధర్నాలకు దిగుతున్నారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా ఉంటుంది. వర్షాకాలం వచ్చిన తర్వాత డిమాండ్ తగ్గుతుంది. కానీ ఈ సారి వర్షాకాలంలోనూ అదే ఎండాకాలంలాగే ఉండటంతో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయికి చేరింది. జల విద్యుత్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడం లేదు. విద్యుత్ కొరత కారణంగా విద్యుత్‌ను సర్దుబాటు చేయడానికి గ్రామాల్లో ఎడాపెడా కోతలు విధించారు. కొన్ని పట్టణాల్లోనూ రెండు రోజులకోసారి కోతలు తప్పట్లేదు. డిమాండ్ మేరకు విద్యుత్‌ను సర్దుబాటు చేయలేని పరిస్థితి ఏర్పడింది. కరెంట్ కోతలతో ఏపీ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పట్టణాలు, మండల కేం ద్రాలు మినహాయించి మిగిలిన ప్రాంతా ల్లో రాత్రి 7గం టల నుంచి తెల్లవారుజాము వరకు దఫదఫాలుగా కోతలు విధిస్తున్నారు. ఫలితంగా జ నం అల్లాడిపోతున్నారు. ఒక పక్క విపరీతమైన ఉక్కబోత, మరోపక్క దోమల బెడదతో కంటి నిం డా నిద్రపోలేని పరిస్థితితో అసహనానికి గురవుతున్నారు. కొన్ని రోజులుగా ఎండ తీవ్రత దాదాపు 40 డిగ్రీల వరకు ఉంటోంది. దీంతో జిల్లావ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ సాధారణ రోజులకంటే పెరిగిపోయిందని అధికారులు చెప్తున్నారు. అనూహ్యంగా పెరిగిపోతున్న డిమాండ్ లోడ్‌ను తగ్గించడానికి కోతలు విధిస్తున్నట్లు చెబుతున్నారు.

# పోలవరం ప్రాజెక్టుపై కేంద్రం ఫోకస్-

ఏలూరు, సెప్టెంబర్ 2:

పోలవరం ప్రాజెక్టుపై కేంద్రం ఫోకస్ పెట్టింది. నిర్మాణ లోపాలపై లోతుగా అధ్యయనం చేసేందుకు రంగంలోకి దిగుతోంది. సమస్యలను ఎలా అధిగమించాలని.. ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసేందుకు ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ప్రాజెక్టు నిర్మాణంలో వరుసగా ఎదురవుతున్న సమస్యలు.. వారి పరిష్కారానికి తీసుకోవాల్సిన మార్గాలపై దృష్టిపెట్టి... నిర్మాణం పకడ్బందీగా సాగేందుకు ప్రణాళికలు రూపొందిచనుంది. దీని కోసం త్వరలోనే కేంద్రం బృందం సంయుక్త భేటీ నిర్వహించనుంది.పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అడుగడుగునా సమస్యలు ఎదురవుతున్నాయి. 2021 ఖరీఫ్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని సీఎం జగన్ ఇచ్చిన హామీ కూడా నిలబడలేదు. ఇదంతా టీడీపీ హయాంలో జరిగిన తప్పుల వల్లే అంటోంది వైసీపీ సర్కార్. కాఫర్ డ్యామ్ పూర్తి చేయకుండా డయాఫ్రమ్ వాల్ కట్టారని ఆరోపిస్తోంది. గత టీడీపీ ప్రభుత్వం చేసిన తప్పుల వల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతినిందని.. అందుకే పోలవరం ఆలశ్యమైందని చెప్తోంది. ఇక.. జగన్ మూర్ఖత్వం వల్లే పోలవరం పూర్తికావడంలేదని, డయాఫ్రమ్ వాల్ దెబ్బతినిందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకటిన్నర సంవత్సరం పాటు ప్రధాన డ్యామ్ దగ్గర పనులే చేపట్టలేదన్నారు. వైసీపీ, టీడీపీ ఆరోపణలతో... పోలవరంపై రాజకీయ రగడ జరుగుతోంది. మరోవైపు గోదావరి మట్టం పెరిగినప్పుడల్లా వరద ముంపు ప్రాంతాలను ముంచెత్తోంది. ఈ క్రమంలో పోలవరం ప్రాజెక్టుపై కేంద్రం దృష్టి పెడుతోంది. ప్రాజెక్టు నిర్మాణంలో ఎదురవుతున్న అనేక సవాళ్లను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలనేదానిపై స్పష్టమైన కార్యాచరణ సిద్ధం చేస్తోంది. కేంద్రజల్‌శక్తి శాఖ ప్రధాన సలహాదారు శ్రీరామ్ ఆధ్వర్యంలోని కేంద్రం బృందం పోలవరం నిర్మాణ సమస్యలపై కసరత్తు చేస్తోంది. పోలవరంలో స్పిల్‌వేపై ఒత్తిడి లేకుండా నిర్మించిన గైడ్‌బండ్ కుంగిపోయింది. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలు నిర్మించినా సీపీజే ప్రధాన డ్యాం ప్రాంతాన్ని వరద ముంచెత్తింది. అంతకుముందు ఎగువ కాఫర్ డ్యాం సకాలంలో పూర్తి చేయకపోవడం వల్ల వరద ఉధృతికి ప్రధాన డ్యాం ప్రాంతంలో పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. డయాఫ్రం వాల్ ధ్వంసమైంది. పోలవరంలో కీలకమైన డయాఫ్రం వాలే కీలకం. దీంతో ప్రాజెక్టు ముందుకు వెళ్లాలంటే ఏం చేయాలో నిర్ణయం తీసుకోవల్సి ఉంది. దీంతో కేంద్ర జల్‌శక్తి పెద్దలు నడుం బిగించారు. కేంద్ర జల్‌శక్తి శాఖ ప్రధాన సలహాదారు శ్రీరామ్ నేతృత్వంలో ఇందుకు కసరత్తు సాగుతోంది. కేంద్రం సంస్థలతో... జల్‌శక్తి శాఖ ప్రధాన సలహాదారు శ్రీరామ్ అంతర్గతంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. పోలవరం నిర్మాణంలో ఎక్కడ లోపాలు ఉన్నాయి... అనేది ఆరా తీస్తున్నారు. పరిష్కార మార్గాలు కనుగొనే ప్రయత్నంలో ఉన్నారు. సెప్టెంబరు 10 నాటికి ఈ కసరత్తు కొలిక్కిరావొచ్చని భావిస్తున్నారు.కేంద్ర జల్‌శక్తి శాఖ ప్రధాన సలహాదారు శ్రీరామ్... రాష్ట్ర జలవనరులశాఖ, పోలవరం అధికారులతోనూ సమావేశంకానున్నారు. ఆ తర్వాత కేంద్ర సంస్థలు, రాష్ట్ర అధికారులు, నిర్మాణ ఏజెన్సీలతో కీలక సమావేశం ఏర్పాటు చేయాలని కూడా ఆలోచిస్తున్నారు. పోలవరం నిర్మాణానికి సంబంధించి బాధ్యతల బదలాయింపుపైనా ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ఓనమ్ రోజున 120 కోట్ల లిక్కర్ సేల్స్

**తిరువనంతపురం, సెప్టెంబర్ 2:**



కేరళ రాష్ట్రానికి అతిపెద్ద పండగ ఓనం. తెలంగాణకు దసరా, ఆంధ్రప్రదేశ్ కు సంక్రాంతి ఎలాగో.. కేరళకు ఓనం అలాంటి పెద్ద పండగ. ఓనం వేడుకలు కేరళ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుగుతాయి. ప్రత్యేక క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఓనం పండగ వేళ సాధారణంగానే మద్యం అమ్మకాలు జోరుగా సాగుతాయి. ఈ సంవత్సరం మాత్రం లిక్కర్ సేల్స్ రికార్డులు బద్దలు కొట్టాయి. కొన్ని రోజుల వ్యవధిలోనే రాష్ట్ర ప్రభుత్వానికి భారీ స్థాయిలో ఆదాయం వచ్చి పడింది. సర్కారు ఖజానాకు మందుబాబులు కిక్కెక్కించారు. అతిపెద్ద పండగ వేళ అత్యధికంగా తాగేశారు. 10 రోజుల లిక్కర్ సేల్స్ ఏకంగా భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. కేరళ రాష్ట్ర బేవరేజ్ కార్పొరేషన్ డేటా ప్రకారం.. పండగ సందర్భంగా 10 రోజుల వ్యవధిలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. సుమారు రూ.759 కోట్ల విలువైన లిక్కర్ అమ్ముడుపోయింది. అలాగే 2023 ఆగస్టులో కేరళ వ్యాప్తంగా రూ.1,799 కోట్ల విలువైన లిక్కర్ సేల్స్ జరిగినట్లు డేటా చెబుతోంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సారి 8.5 శాతం మద్యం అమ్మకాలు పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ఓనం పండగ ఉత్రాదం రోజున రూ.116 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. నిధులు లేక అల్లాడుతున్న కేరళ రాష్ట్ర సర్కారుకు ఓనం పండగ మద్యం అమ్మకాలు ఆదుకున్నాయనే చెప్పాలి. కేరళకు చెందిన ప్రముఖ రమ్ బ్రాండ్ 'జవాన్' 10 రోజుల్లో 70 వేల కేసులు అమ్ముడైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో మొత్తంగా 269 మద్యం విక్రయ కేంద్రాలు ఉన్నాయి. అందులో మలప్పురం జిల్లాలోని తిరూర్ లోని బెవ్‌కో ఔట్‌లెట్ ఒకటి. ఈ మద్యం విక్రయ కేంద్రంలో అత్యధిక అమ్మకాలు జరిగాయి. త్రిసూర్ జిల్లాలోని ఇరింజలకుడ రెండో స్థానంలో నిలిచింది. అలాగే ఓనంకు ఒక్క రోజు ముందు అత్యధికంగా మద్యం అమ్మకాలు జరిగాయి. బెవ్‌కో ఔట్‌లెట్ ల నుంచి రూ.120 కోట్ల విలువైన మద్యాన్ని 6 లక్షల మందికి పైగా కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇరింజలకుడ ఔట్‌లెట్ లో సోమవారం అత్యధికంగా రూ.1.06 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. పాతాళలోకాధిపతి అయిన బలిచక్రవర్తిని భూమిపైకి ఆహ్వానిస్తూ పది రోజుల పాటూ జరుపుకునే పండుగ ఇది. మహాబలి పాలించిన సమయం మళయాలీలకు స్వర్ణ యుగంతో సమానం. బలిచక్రవర్తి పాలనలో రాజ్యంలో ప్రజలంతా సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లారని చెబుతారు. అందుకే రాక్షస రాజు అయినప్పటికీ బలిచక్రవర్తిని గౌరవించేవారు. అందుకే బలిచక్రవర్తితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పదిరోజుల పాటూ మహాబలిని పాతళలోకం నుంచి భూమ్మీదకు అహ్వానిస్తూ జరుపుకునే ఓనం జరుపుకుంటారు. ఇదే వేడుకను కొన్ని రాష్ట్రాల్లో వామన జయంతిగా జరుపుకుంటారు. ఏటా పది రోజుల పాటూ ఓనం వైభవం చూడడానికి రెండు కళ్లు సరిపోవు. మొదటి రోజును అతమ్‌గా, చివరి రోజైన పదోరోజును తిరు ఓనమ్ అని అంటారు. పది రోజుల పండుగలో ఈ రెండు రోజులూ చాలా ముఖ్యమని భావిస్తారు కేరళీయులు. కేరళ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే ఓనంకు 1961 లో జాతీయ పండగగా గుర్తింపు లభించింది. ఈ ఏడాది ఆగస్టు 20 అతమ్ ఆగష్టు 29 న తిరు ఓనమ్.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**తణుకు**
తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలో మండపాక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కటింగ్ చేసి మండపాక పంచాయతీ స్వీపర్స్ కి దుప్పట్లు మరియు పండ్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో మండపాక గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తాత్కాలిక గుడిసెల కాల్చివేత

**మంచిర్యాల**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలంలోని బావురావుపేట శివారులోని సర్వే నంబర్ 8 లో అసైన్ ల్యాండ్ లో పేదలు వేసుకున్న తాత్కాలిక గుడిసెలపై భూకబ్జాదారులు వీరంగం చేసారని భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..పెట్రోల్ పోసి గుడిసెలను తగలపెట్టడంతో నిత్యావసరవస్తువులు,డబ్బులు దహనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.. సుమారు 100 గుడిసెలు దగ్ధం అయినట్లు భాదితులు పేర్కొన్నారు..అడ్డుకున్న పేదలపై దాడికి యత్నించరాని భూ కబ్జాదారులను అరెస్ట్ చేయాలనీ ఆందోళన చేపట్టారు...అసైన్ ల్యాండ్ పాస్బుక్ లు పొందినవారు ఈఘటనకు పాల్పడట్టుగా తెలుస్తుంది..

## పేదల సంక్షేమానికి పెద్ద పీట వేసింది తెదేపా

**శ్రీకాకుళం**
రేగిడి ఆమదాలవలస మండలం ఉనుకూరు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ను మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగట్టేందుకు సెప్టెంబరు 1 నుండి 45 రోజులపాటు బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పేరుతో సరికొత్త కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు తలపెట్టిన ఈ కార్యక్రమానికి ప్రజా చైతన్యం తీసుకురావడంతో పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందజేసే పథకాలపై స్పష్టతను ఇస్తూ వారికి భరోసా ఇచ్చే విధంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను కోండ్రు మురళీమోహన్ అందజేసి వారికి భరోసాను కల్పించారు.

## పేద కుటుంబాన్ని అందరూ ఆదుకోండి

**నంద్యాల**
నంద్యాల పట్టణం పఠాన్ పేటలో ఓ పేద కుటుంభం షార్ట్ సర్క్యూట్ వల్ల సర్వం కోల్పోయారు.గత నెలలో జరిగిన సంఘటనలో ఇంటిలోని సామాన్లు అంతా కాలి పోయాయి.కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు.కాయ కష్టం చేసుకునే వారిపై అగ్నిదేవుడు కోపానికి బలయ్యారు.విషయం తెలుసుకున్న ఏఐఎం ఐ ఎం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అక్బర్ హుస్సేన్ చలించిపోయారు.చిరు వ్యాపారం చేసుకొని జీవనం సాగించే ఆయన తన వంతు సహాయం చేయాలని అనుకున్నారు.మొదట అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరసిలించారు.మంటలు చలరెగడంతో పూర్తిగా సామాన్లు కాలిపోయాయి.తన వంతు సహాయంగా కుటుంభానికి అవసరమైన సామాగ్రిని ఆ కుటుంభానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాయ కష్టం చేసుకుని జీవనం సాగిస్తున్న ఆ కుటుంభం షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన ప్రమాదంలో సర్వం కోల్పోవడం బాధాకరం అన్నారు.పేద కుటుంభం కావడంతో మానవతా దృక్పథంతో నాకు చేతనైన సహాయం చేసి అడుకున్నానని పేర్కొన్నారు.పట్టణంలో ఎందరో వున్నవారు వున్నారు.సహాయం చేయదలచే వారు సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.ఆయన వెంట న్యామత్ సమీర్ బాషా,ఖాజా మొహిద్దిన్ సాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## దీప్తి హత్య కేసు-ఐదుగురు అరెస్టు

**జగిత్యాల**
కోరుట్ల కు చెందిన దీప్తి మర్డర్ కేసు లో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేసారు. దీప్తి మృతి కేసు విచారణకు 5 బృందాలు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ భాస్కర్ వెల్లడించారు. నిందితులంతా ఆర్మూర్- బాల్కొండ రూట్ లో పట్టుబడ్డారు. చందన కు సుల్తాన్ అనే ప్రేమికుడు ఉన్నాడు. గత నెల19న వచ్చి కోరుట్ల కు వచ్చిన సుల్తాన్ ను పెళ్లి చేసుకోవాలని చందన కోరింది ప్రియుడికి ఫోన్ చేయడంతో కోరుట్లకు సుల్తాన్ వచ్చాడు. ప్లాన్ లో భాగంగా చందన అక్కకు వోడ్కా తెప్పించింది. ఇద్దరు కలిసి తాగారు. తరువాత ఇంట్లో ఆభరణాలు తెస్తుండగా దీప్తి అరవడం తో చున్నీ తో బిగించి తర్వాత ప్లాస్టర్ వేసారు. ఇంట్లో నుంచి వెళ్లెప్పుడు దీప్తి నోటికి ప్లాస్టర్ తీసి వెళ్లింది. అప్పటికే దీప్తి మృతి చెందింది. హత్య కేసులో ఐదుగురు నిందితులు అరెస్ట్ అయ్యారు. బంగారం తో పాటు నగదు రికవరీ చేసినట్లు ఎస్పీ భాస్కర్ వెల్లడించారు

## నాడు-నేడు పై సమీక్ష

**డోన్**
నాడు-నేడు పైన పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతోయం ఈ ఓ సమీక్ష నిర్వహించడం జరిగింది, స్థానిక యం ఈ ఓ కార్యాలయం లో శనివారం ఉదయం 30 పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో యం ఈ ఓ ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా యం ఈ ఓ ప్రభాకర్ మాట్లాడుతూ డోన్ మండలం లో పాఠశాలలో జరుగుతున్నా నాడు-నేడు పనులను త్వరలో పూర్తి చేయాలనీ, పాఠశాల లో జరుగుతున్నా పనులను ఎప్పటికప్పుడు ఫొటోలు తీసుకోని వాట్సాప్ చేయలని, త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు,

# ఎమ్మెల్యేలకు 10 రోజుల హార్డ్ వర్క్..

**విజయవాడ, సెప్టెంబర్ 2:**

సీఎం జగన్ వ్యక్తిగత పర్యటన కోసం లండన్‌కు వెళు_న్నారు. సెప్టెంబర్ 11వ తేదీ వరకూ ఆయన విదేశీ పర్యటనలో ఉండనున్నారు. ఇదే ఛాన్స్ అనుకోని సీఎంఓ అధికారులు.. వాళ్ల కింద సిబ్బంది సెలవు పెట్టాలని భావించారు.. కానీ సీఎం వాళ్లందరికీ షాక్ ఇచ్చారు. ఎవరు ఏక్కడికి వెళ్లడానికి వీల్లేదంటూ ఆదేశాలిచ్చారు. అంతేకాకుండా.. పార్టీ నేతలకు కూడా ఓ టాస్క్ ఇచ్చారు. ఈ పది రోజులు వాళ్లు ఏం చేయాలో కూడా చెప్పారు.. ఆ వివరాలేంటో చూద్దాం.. ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రి.. అందులోనూ అధికార పార్టీ అధ్యక్షుడు.. ఇన్ని రోజులు విదేశీ పర్యటనకు వెళ్తే మరి పార్టీ పరిస్థితి ఏంటి..? పట్టించుకునే వారు లేరు కదా అని ఎవరిష్టం వచ్చినట్లు వారు వ్యవహరించకూడదు కదా..? ముఖ్యంగా రిలాక్స్ మూడ్‌లోకి వెళ్లిపోతే ప్రతిపక్షాలకు అవకాశం ఇచ్చినట్లవుతుంది.. అందుకే తాను రాష్ట్రంలో లేకపోయినా పార్టీ నేతలకు మాత్రం బిగ్ టాస్క్ ఇచ్చారు సీఎం జగన్. పదిరోజుల పాటు సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించారట. ఈ కమిటీలో పార్టీ ముఖ్య నేతలు, సీఎంఓ అధికారులు ఉన్నారు. ముఖ్యంగా ఎన్నికలు సమీపిస్తున్నందున నియోజకవర్గాల వారీగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై ఇప్పటికే దిశానిర్దేశం చేసారట సీఎం.. ఈ పదిరోజుల పాటు తాను పార్టీపరంగా సూచించిన అన్ని అంశాలు అమలవుతున్నాయా లేదా ఎక్కడైనా ఇబ్బందులున్నాయా అని చూసి వాటిని సరిదిద్దాల్సిన బాధ్యతను కమిటీకి అప్పగించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సంక్షేమ పథకాల అమలు గురించి అధికారులకు.. పార్టీ కార్యక్రమాల గురించి పార్టీ పెద్దలకు కీలక ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది.ఎన్నికలకు మరో 8 నెలలు మాత్రమే గడువు ఉండటంతో పార్టీ కేడర్ ను కూడా పూర్తిస్థాయిలో రంగంలోకి దించింది వైసీపీ. ఇప్పటికే సుమారు ఏడాదిన్నర కాలంగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంతో అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇంచార్జిలు ప్రజల్లోనే ఉంటున్నారు. ఆయా నియోజకవర్గాల్లో సచివాలయాల వారీగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే అంశాలను స్వయంగా అడిగి తెలుసుకుంటున్నారు. ఇలా ఒక ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి వారితో ఆప్యాయంగా మాట్లాడటం ద్వారా అక్కడి ప్రజలతో బాండింగ్ ఏర్పడుతుందని.. ప్రజల్లో అభిమానం ఉంటుందని.. దాన్ని ఓట్లుగా మలుచుకునే అవకాశం ఉంటుందనేది వైసీపీ ఆలోచన.. ఓవైపు ప్రజల్లోనే నేతలంతా ఉంటున్నప్పటికీ పోలింగ్ సమయానికి ఓట్లు మాత్రం వేరే పార్టీకి వెళ్లకుండా చూసుకునే బాధ్యత బూత్ లెవల్ నాయకులు, ఏజెంట్లకు ఉంటుంది. అందుకే సీఎం జగన్ విదేశీ పర్యటనకు వెళ్లే సమయంలో ఎన్నికలకు కీలకమైన బూత్ లెవల్ నాయకులు, పోలింగ్ ఏజెంట్లపై దృష్టి పెట్టాలని కమిటీకి ఆదేశాలు జారీ చేసారని తెలిసింది. కమిటీలోని సభ్యులు పది రోజుల పాటు ఎమ్మెల్యేలు, ఇంచార్జిలతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటూ బూత్‌ల వారీగా వివరాలు అడిగి తెలుసుకోనున్నారు. ముఖ్యంగా బూత్ లెవల్ ఏజెంట్లతో ఆయా నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించడం, స్థానికంగా ఉన్న పరిస్థితులపై ఓ నిర్ణయానికి వచ్చేలా సమావేశాలు నిర్వహించనున్నారు. ఎన్నికల రోజు కీలకమైన వాటిలో ఏజెంట్ల పాత్ర చాలా ముఖ్యమైంది. ఇప్పటికే బూత్‌ల వారీగా బీఎల్‌ఓల నియామకం కూడా పూర్తయింది. ఎక్కడైనా బీఎల్‌ఓల నియామకాలు జరగకుంటే ఈ పదిరోజుల్లో పూర్తిచేసి వారితో సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు నియోజకవర్గాల నుంచి వివరాలన్నీ తీసుకుని సీఎం నియయమించిన కమిటీ ఓ నివేదికను రూపొందించనుంది. ఈ నివేదికను సీఎం విదేశాల నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఆయనకు అందించనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఉన్న పరిస్థితులపై పార్టీ పరిశీలకులు ఎప్పటికప్పుడు అధిష్టానానికి వివరాలు అందిస్తున్నారు. ఓట్ల తొలగింపు, దొంగఓట్ల నమోదు, పార్టీలో ఉన్న అంతర్గత విబేధాల పరిష్కారం వంటి అంశాలను పరిశీలకులు పర్యవేక్షిస్తున్నారు. పార్టీ ఇంచార్జి లేదా ఎమ్మెల్యే గెలుపోటములపైనా పరిశీలకులు రిపోర్టులు ఇస్తున్నారు. ఓవైపు పరిశీలకులు ఇచ్చే నివేదికలు, మరోవైపు బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశాల ద్వారా వచ్చే నివేదికల ఆధారంగా ఆయా నియోజకవర్గాలపై ఓ స్పష్టతకు రానున్నారు పార్టీపెద్దలు. మొత్తానికి ఎన్నికలకు అన్నిరకాలుగా సిద్దమయ్యేలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్కా ప్రణాళికతో ముందుకెళ్తుంది. సీఎం జగన్ విదేశీపర్యటన ముగిసిన తర్వాత మరోసారి పార్టీ పరిశీలకులు, ఇంచార్జిలతో సమావేశం ఏర్పాటు చేసి సీట్ల విషయంలో సీఎం జగన్ ఓ నిర్ణయానికి వస్తారని పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు.

# గుబులు పుట్టిస్తున్న ఐ ప్యాక్ ట్వీట్

**గుంటూరు, సెప్టెంబర్ 2:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతుంది. మరికొన్ని నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అనేక సర్వేలు తమ సర్వేలో వెల్లడైన ఫలితాలను బహిర్గతం చేస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు విడుదలైన ఫలితాలలో ఒక్క సర్వే మినహా అన్ని ఫలితాలు వార్ వన్ సైడ్ అని డిసైడ్ చేశాయి. ఇప్పటికిప్పుడే వైసీపీదే గెలుపు అని సర్వేలు తేల్చి చెప్పాయి. దీంతో వైసీపీ నాయకులు ఆ సర్వే ఫలితాలను తమ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంపై షేర్ చేసుకుంటున్నారు. ఎన్నికలు ఏవైనా వైసీపీదే గెలుపు అంటూ నానా రచ్చరచ్చ చేస్తున్నారు. ఈ సర్వే ఫలితాలు వైసీపీలో జోష్ నింపితే టీడీపీతోపాటు ఇతర పార్టీల్లో ఆందోళనలు కలిగించాయి. తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రజల్లో విపరీతంగా తిరుగుతున్నాయని ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తున్నప్పటికీ ఒక్కసీటు కూడా రాదని సర్వేలో తేల్చడంతో సర్వేలపై ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల ఓ మీడియా సంస్థ పార్లమెంట్ స్థానాలపై పై సర్వే నిర్వహించి ఫలితాలు వెల్లడించింది. ఆ సర్వేలో ప్రతిపక్షంగా ఉన్న టీడీపీకి కనీసం ఒక్క సీటు కూడా రాదని వైసీపీకి 24 నుంచి 25 స్థానాల్లో గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేసింది. ఈ సర్వేను వైసీపీ స్వాగతించింది. వైసీపీ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి సైతం ఈ సర్వే సంస్థ ప్రచురించిన సర్వేను తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీనితో పాటు దేశ వ్యాప్తంగా ఎక్కువ ఎంపీ సీట్లు సాధించే రెండో అతిపెద్ద పార్టీగా వైసీపీ అవతరించనుందని ఆ ట్వీట్‌లో విజయసాయిరెడ్డి వెల్లడిస్తూ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.ఇదిలా ఉంటే ఐప్యాక్ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో చేసిన ట్వీట్ వైసీపీ నేతల గుండెల్లో గుబులు రేపుతోంది. ఇటీవల ఓ మీడియా చానెల్ చేసిన సర్వే ఓ ఫేక్ సర్వే అని చెప్పుకొచ్చింది. దానికి ఐప్యాక్ కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. అలాంటి వాటిని నమ్మొద్దని సూచించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నమ్మిన సంస్థ ఐప్యాక్. అలాంటిది ఆ ఐప్యాక్ సంస్థ తమకు ఆ సర్వేకు సంబంధం లేదని తేల్చి చెప్పడంతోవైసీపీ నేతలు దెబ్బకు అబ్బా అంటున్నారు. ఐప్యాక్ సంస్థ ఇలాంటి ట్వీట్ చేయడం ఏమిటని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీదే గెలుపు అంటూ తమకు అనుకూలంగా ప్రకటన చేయాల్సిన ఐ ప్యాక్ సంస్థ ఆసర్వేకు తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించడం మింగుడుపడటం లేదు. దీన్ని బట్టి చూస్తే వచ్చే ఎన్నికల్లో వైసీపీకి అన్ని ఎంపీసీట్లు రావనే ఐప్యాక్ సంస్థ చెప్పకనే చెప్పిందని తెలుస్తోంది. ఇప్పటికే వైసీపీకి సానుకూలంగా ఫలితాలు లేవని ఐప్యాక్ హెచ్చరిస్తుందని....అయినప్పటికీ వైసీపీ మాత్రం తమదే గెలుపు అంటూ చంకలు గుద్దుతుందని ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో తమ సర్వే ఫలితాలను వైసీపీ అధిష్టానం పట్టించుకోకపోవడంతో వైసీపీకి పని చేయాలా వద్దా అనే దానిపై మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది.

# వర్షకాలంలో వేడి మంటలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:**

ఈ ఏడాది ఆగస్టు నెల అత్యంత వేడిగా, పొడిగా ఉన్నట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. జులై 2023.. 1.20 లక్షల సంవత్సరాలలో అత్యంత వేడి నెల అని ప్రపంచ వాతావరణ సంస్థ పేర్కొన్న విషయం తెలిసిందే. జులై తర్వాత వచ్చిన ఆగస్టు నెల కూడా అత్యంత వేడిగా, పొడిగా ఉన్న ఆగస్టు నెలగా నిలిచినట్లు ఐఎండీ పేర్కొంది. 1901 తర్వాత ఈ ఏడాది ఆగస్టు నెలలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని, వాతావరణం చాలా పొడిగా ఉందని భారత వాతావరణ విభాగం తెలిపింది. ఈ వాతావరణ పరిస్థితికి ప్రదాన కారణం దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షపాత లోటు, బలహీనమైన రుతుపవనాలు నమోదు కావడమేనని వివరించింది. ఉత్తరాది రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురిసినప్పటికీ.. మొత్తంగా చూసుకుంటే వర్షాపాతం లోటులోనే ఉన్నట్లు తెలిపింది.ఐఎండీ ప్రకారం, ఈ సంవత్సరం ఆగస్టులో భారత్ లో సగటున 161.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆగస్టు నెలలో భారత్ లో నమోదైన అత్యల్ప సగటు వర్షపాతం ఇదే. అంతకు ముందు 2005 ఆగస్టులో నమోదైన సగటు వర్షపాతం కంటే 2023 ఆగస్టులో నమోదైన సగటు వర్షపాతం 30.1 మిల్లీమీటర్లు తక్కువ.వర్షాకాలం వచ్చిన మొదట్లో కాస్త ఆలస్యంగా వానలు కురిసినప్పడికీ.. ఆ తర్వాత భారీ వర్షాలు కురిశాయి. మళ్లీ వరుణుడు కనిపించకుండా పోయాడు. ఎండాకాలంలో మండినంత స్థాయిలో సూర్యుడు మండిపోతున్నాడు. వానాకాలం సీజన్ మూడు నెలలు గురువారం రోజుతో ముగిసిపోయాయి. దీంతో అన్నదాతలు ఆగమైపోతున్నరు. పంట సాగులో తెగ ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. జూన్ నెల వర్షాభావంతో మొదలు కాగా.. జులైలో అధిక వర్షాలు, వరదలు సాగుకు తాత్కాలికంగా ఆటంకంగా మారాయి. అయితే వర్షాలు పడినప్పుడు నిండిన వాగులు, వంకలు, చెరువుల వల్ల కొద్దో గొప్పో పంటలసాగు మొదలు అయింది. ప్రస్తుతం వరినాట్లు కూడా పూర్తి అవుతున్నాయి. మొక్కజొన్న, పత్తి వంటి ఇతర పంటలు మొలకల దశలో ఉన్నాయి. వీటికి వర్షాల అవసరం ఎక్కువగా ఉంది. కానీ ఆగస్టు నెలలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. ఈ ఏడాది వర్షా కాలంలో మొత్తం అంటే 92 రోజుల్లో 43 రోజుల పాటు వర్షాలు కురిశాయి. 579.9 మిల్లీ మీటర్ల వర్షానికి గాను 642.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. ఇలా 12 శాతం అధిక వర్షపాతం నమోదైంది. సంఖ్యల పరంగా చూస్తుంటే వర్షం ఎక్కువగా నమోదు అయినట్లు కనిపిస్తున్నా.. ఒక నెలలో అతివృష్టి తప్పు అవసరమైన సమయాల్లో అసలు వర్షమే కురవలేదు. ఇప్పటి వరకు 13 జిల్లాల్లో మాత్రమే అధిక వర్షపాతం నమోదు అయిందిఈ సంవత్సరం నీటి సమస్యలు తప్పేలా లేవు. గతేడాది ఈ సమయానికి నిండుకుండలా ఉన్న రాష్ట్రంలోని జలాశయాలు ఇప్పుడు నీరు లేక వెలవెలబోతున్నాయి. కృష్ణా నదీ పరివాహక ప్రాజెక్టుల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఈ వర్షాకాలంలో సగటు వర్షాపాతం కూడా నమోదు కాకపోవడం, ఎగువ నుంచి కూడా ఆశించిన స్థాయిలో ప్రవాహం రాకపోవడంతో ప్రాజెక్టుల్లోకి నీరు చేరలేదు. వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే.. సాగు నీటికి, తాగు నీటికి ఇబ్బందులు పడాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ లో కూడా వర్షాలు లేకపోతే.. ఇక సంవత్సరమంతా నీటికి ఇబ్బందిపడాల్సిందేనని ఆందోళన వ్యక్తం అవుతోంది.

# వైకాపా, జనసేన నేతల మధ్య ఘర్షణ

**విజయవాడ**

పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిద్రురు గ్రామంలో జనసేన, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మ దినోత్సవం సందర్భంగా బ్యానర్లు కడుతుండగా వైసిపి నాయకులు అడ్డుకున్నారు. తమ నాయకుడు ఫ్లెక్సీలు కట్టుకునీటుంటే అడ్డుకోవడానికి మీరెవ్వరు అంటూ జనసైనికులు ప్రశ్నించడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలకు సర్ది చెప్పారు. అధికారపార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ ఏకపక్షంగా పోలీసులు వ్యవహరిస్తున్నరని జనసైనికులు ఆరోపించారు.

## కర్ణ వేదనము పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నాయకులు.....

**కమాన్ పూర్**

కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మల్యాల శేఖర్ సింధు ల కుమార్తె సుదీక్ష కర్ణ వేదనము కుమారుడు బాపు యొక్క పుట్టినరోజు వేడుకల్లో ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కేఎన్ గార్డెన్ లో జరిగిన కర్ణ వేదనము పుట్టినరోజు వేడుకలకు గాను ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు హాజరై చిన్నారులను దీవించారు. ఈ వేడుకల్లో కమాన్ పూర్ సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్ రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ గడప కృష్ణమూర్తి బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి ఎంపీటీసీలు కోలేటి చంద్రశేఖర్ బోనాల వెంకటస్వామి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఇనగంటి రామారావు ఏఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు తోపాటు ఉప సర్పంచ్ బొజ్జ రాజాసాగర్ వార్డు సభ్యుడు జంగేపల్లి లక్ష్మణ్ కమ్మగొని అనిల్ మరియు సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ జంగేపల్లి చిన్న శ్రీనివాస్ మెడగాని విజయ్ భూమయ్య మల్యాల శంకర్ అల్ఫాన్ ఖాన్ బుర్ర రాజు గౌడ్ పాల్గొన్నారు.

## పూలే అంబేద్కర్. సేవారత్న. కళ రత్న అవార్డులకు ఆహ్వానం

**కమాన్ పూర్**

అత్యంత ప్రతిష్టాత్మకమైన మహాత్మా జ్యోతి రావు పూలే. డా"బి.ఆర్ అంబేద్కర్. ఏ. పి. జె. అబ్దుల్ కలాం. సేవారత్న. సాహిత్యరత్న. విద్యరత్న.ఉమెన్ లీడర్ షిప్. అవార్డు లకు బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ఏ) కరీంనగర్. పెద్దపల్లి. నుండి దరఖాస్తులకు ఆహ్వానిస్తు ఒక ప్రకటన విడుదల చేసారు ఈ సందర్భంగా కమాన్ పూర్ గ్రామపంచాయతీ దాసరి పల్లె భూపెల్లి జ్యోతి మాట్లాడుతూ అక్టోబరు నెల 15వ తేదిన ఢిల్లీ లో నిర్వహించే ఆలిండియా కాన్ఫరెన్స్ బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డులను అందించనున్నట్లు తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ కు ఆలిండియా లోని 27 రాష్ట్రల నుండి 2500 ల మంది డెలిగెట్స్ హాజరు కానున్నారు. మట్టిలో మాణిక్యలను వేలికి తీసె క్రమం లో ఈ అవార్డులు ఉంటాయని సమాజ సేవ. గాయకులు. కళాకారులు. క్రీడారంగాల్లో సేవలు అందిస్తున్న వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు ఆసక్తి ఉన్న వారు 9908038827 ఈ నంబర్ కి ఫోన్ చేసి దరఖాస్తు చేసుకోగలరు...

# నాకో ఛాన్స్ అంటున్న నవ్య

**వరంగల్, సెప్టెంబర్ 2:**

నిత్యం వార్తలో నిలిచే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్ అయింది. సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్య పై సంచలన ఆరోపణలు చేసిన జానకిపురం సర్పంచ్ నవ్య ఇప్పుడు టికెట్ రేసులో నేను సైతం అంటూ రంగంలోకి దిగింది.గత 30 సంవత్సరాల నుండి కడియం శ్రీహరి ఒ రాజయ్య ఈ ఇద్దరి మధ్య రాజకీయ ఆధిపత్య పోరు తప్ప స్టేషన్ ఘనపూర్ లో అభివృద్ధి లేదని.. కొత్త వారికి అవకాశాలు లేవని.. ముఖ్యంగా మహిళలకు ఇక్కడ ప్రాతినిధ్యం లేకుండా పోతుందని జానకిపురం సర్పంచ్ నవ్య సంచలన ఆరోపణలు చేశారు.. స్టేషన ఘనపూర్ నియోజకవర్గం ఆవిర్భవించినప్పటి నుండి ఇప్పటివరకు ఒక్క మహిళ కూడా ఇక్కడి నుండి ఎమ్మెల్యే కాలేదు? చట్టసభలో అడుగుపెట్ట లేదు కాబట్టి ఈసారి ఇక్కడి నుండి బీఆర్ఎస్ పార్టీలో మహిళకు అవకాశం కల్పించాలని నవ్య డిమాండ్ చేస్తుంది. తాను విద్యావంతురాలని, ఇప్పటికే సమాజంలో తిరుగుతున్న తనకు ప్రజాసేవ పట్ల పూర్తి అవగాహన ఉందని? అందులోనూ దళిత మహిళలు కాబట్టి రిజర్వేషన్ వర్తిస్తుందని తనకు స్టేషన్ ఘనపూర్ టికెట్ ఇవ్వాలని గులాబీ దళపతి కేసీఆర్ ను వేడుకుంటుంది.ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న కడియం శ్రీహరి, ఎమ్మెల్యే గా కొనసాగుతున్న తాటికొండ రాజయ్య ఉద్దండులే.. కడియం మూడు పర్యాయాలు, రాజయ్య నాలుగు పర్యాయాలు ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా చేశారు.. కొత్తగా వారు చేయాల్సింది ఏమీ లేదు కాబట్టి, కొత్తవ్యక్తికి అవకాశం ఇచ్చినట్లయితే స్టేషన్ ఘనపూర్ లో మార్పు చెందే అవకాశం ఉంటుందని గ్రూప్ రాజకీయాలకు చెక్ పడుతుందని వేడుకుంటున్నారు.. అన్ని కోణాల్లో ఆలోచించి స్టేషన్ ఘనపూర్ లో అభ్యర్థి మార్పు అనివార్యంగా భావించాలని పార్టీ అధినేత కు అర్జీ పెట్టుకుంటున్నారు.ఇప్పటికే నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులను కలిసి తన అభిప్రాయాన్ని తెలియపరచిన నవ్య దంపతులు, హైదరాబాదులో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు పార్టీ పెద్దలను కలిసి వారి అభిప్రాయాన్ని తెలియ పర్చనున్నారు.. పార్టీ అధినేత దృష్టికి కూడా కూడా తీసుకెళ్లి తనకొక చాన్స్ ఇవ్వండని వేడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.. అయితే నవ్య ప్రవీణ్ దంపతులు ఎదుర్కోబోతున్న వ్యక్తులు ఇద్దరు కూడా రాజకీయ ఉద్దండులే ఇప్పటికే టికెట్ రేసులో రాజయ్య ? కడియం శ్రీహరి డి అంటే డి అనుకుంటున్నారు.వ్యక్తిగత విమర్శలు, పరస్పర దూషణలతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఈ ఇద్దరు నేతల మధ్య అధిపతి పోరుతో హాట్ టాపిక్ అవుతుంది.. ఈ క్రమంలో నవ్య ఎంట్రీ ఇప్పుడు స్టేషన్ ఘనపూర్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలోనే హాట్ టాపిక్ గా మారింది.. రాజయ్య పై లైంగిక ఆరోపణలు చేసిన నవ్య ఇప్పుడు ఓటం రాజయ్య సీటుకే ఎసరు పెట్టడం చర్చగా మారింది.. ఇతర రాజకీయ పార్టీలు కూడా తనకు ఆఫర్ చేస్తున్నాయని.. ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి ఫోర్స్



చేస్తున్నారని తాను ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాను కాబట్టి అవకాశం కల్పిస్తే ఖచ్చితంగా తన మార్కు చూపిస్తానని.. స్టేషన్ ఘనపూర్ లో మార్పు కనిపించేలా చేస్తానని అంటుంది..ఒక్కసారి స్టేషన్ ఘనపూర్ లో మహిళలకు పోటీ చేసే అవకాశం కల్పించాలని వేడుకుంటున్నారు.అయితే స్టేషన్ ఘనపూర్ టికెట్ పై మోజు తోనే ఇంతకాలం నవ్య ఉద్దేశపూర్వకంగానే ఓటం రాజయ్య పై తప్పుడు ఆరోపణలు చేశారని రాజయ్య వర్గీయులు ఆరోపణలు చేస్తున్నారు..రాజయ్య ను ఉద్దేశపూర్వకంగా దెబ్బ కొట్టడం కోసమే తప్పుడు ఆరోపణలు చేశారని, టికెట్ పై మోజుతో రాజయ్యను అభాసు పాలు చేశారని రాజయ్య వర్గీయులు రగిలిపోతున్నారు. స్టేషన్ ఘనపూర్ లో రగులుతున్న టిక్కెట్ పంచాయతీ ఇప్పుడు ఆసక్తి కరమైన చర్చ గా మారింది. బాస్ ఎలాంటి పరిష్కారం చెప్తారో వెయిట్ చేయాలి.

# శభాష్ టీఎస్ ఆర్టీసీ

**హైదరాబాద్**

రాఖీ పౌర్ణమి పర్వదినం నాడు టీఎస్ఆర్టీసీకి రికార్డు స్థాయిలో రూ.22.65 కోట్ల ఆదాయం రావడం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఒక్క రోజులో దాదాపు 41 లక్షల మందిని క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసి సరికొత్త రికార్డులను టీఎస్ఆర్టీసీ సిబ్బంది నెలకొల్పారంటూ కొనియాడారు. సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్, ఎండీ సజ్జనర్ ముందస్తుగా స్పందించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారని, ప్రణాళిక బద్ధంగా పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పడానికి ఈ రికార్డులే నిదర్శనమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ రికార్డులను టీఎస్ఆర్టీసీ తిరగరాయడం అభినందనీయమన్నారు. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత ఇంత మంచి ఆదాయం రావడం గొప్ప విషయమని ప్రశంసించారు. ప్రజల భాగస్వామ్యంతో టీఎస్ఆర్టీసీ భవిష్యత్ లోను మరిన్ని రికార్డులు నెలకొల్పాలని ఆకాక్షించారు. రాఖీ పండుగ నాడు ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చిన టీఎస్ఆర్టీసీ సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# సగం పూర్తయిన యువగళం..

**సైకిల్ బ్లాక్ బస్టర్ అవుతుందా...**

**3లక్షల మందికి సెల్ఫీలు**

**ఏలూరు, సెప్టెంబర్ 2:**

200 రోజుల యువగళం చాప్టర్-1 పాదయాత్ర తర్వాత లోకేశ్‌పై ఉన్న అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. 'కష్టే ఫలి' అన్నట్టుగా లోకేశ్ ఈ పాదయాత్ర ద్వారా ఒక నాయకుడిగా అవతరించారు. రాబోయే 20 ఏళ్లు తను ఎలా ఉండబోతున్నారు? పార్టీలో ఎలాంటి పాత్ర పోషించబోతున్నారు? అనే విషయాలపై స్పష్టమైన సంకేతాలు పంపించారు.ఒక్క కిలోమీటరు దూరానికి సగటున 1300 అడుగులు పడతాయి! లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా ఇప్పటి వరకు 200 రోజుల్లో 2710 కిలోమీటర్లు నడిచారు. అంటే, సుమారు 35 లక్షల అడుగులు పడ్డాయి. వేసిన ప్రతి అడుగు ఒక ఓటుగా మారితే, టీడీపీ విజయం సోపానం నిర్మిస్తున్నట్టే లెక్క! ఇక, రోజూ పాదయాత్రకు ముందు నిర్వహించే 'సెల్ఫి విత్ లోకేశ్' కార్యక్రమంలో ఇప్పటి వరకు సుమారు 3 లక్షల మందికి ఆయన సెల్ఫీలు ఇచ్చారు. వీరంతా ఆయనకు నిజమైన అభిమానులుగా మారితే, లోకేశ్ నడిచిన దారుల్లో ఎన్నో గెలుపు మలుపులు దాచిపెట్టినట్టే!జనవరి 27న ప్రారంభమైన యువగళం పాదయాత్ర ఆగస్టు 31 నాటికి 200 రోజులు పూర్తి చేసుకుంది. ఇన్ని రోజులు అవిశ్రాంతంగా ప్రజల మధ్య ఉండటం, వారితో మాటలు కలపడం మాములు విషయమేం కాదు. 'లోకేశ్‌కి నడవడం చేతకాదు, పాదయాత్ర నవ్వులపాలు కావడం ఖాయం' అనుకున్నవాళ్ల అంచనాలు సైతం తలకిందులయ్యాయి! తొలుత రోజుకు పది కిలోమీటర్లు నడవాలని నిర్ణయించినా, ప్రస్తుతం 13.5 కిలోమీటర్లు నడుస్తూ పట్టువదలని విక్రమార్కుడిలా లోకేశ్ వేగంగా ముందుకెళ్తున్నారు. దీంతో లోకేశ్ సమర్థుడైన నాయకుడు కాలేడని పెదవి విరిచిన సొంత పార్టీ నేతలను సైతం తనవైపు తిప్పుకోగలిగారు. లోకేశ్ నాయకత్వ లక్షణాలను బయటపెట్టడానికి, పార్టీ శ్రేణుల్లో తన నాయకత్వంపై నమ్మకం కలిగించానికి ఈ పాదయాత్ర ఎంతో ఉపయోగపడింది.చిత్తూరు జిల్లా నుంచి కృష్ణా జిల్లా వరకు యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు అధికార పార్టీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా... లోకేశ్ అదరకుండా, బెదరకుండా ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా పాదయాత్ర మొదలుపెట్టిన చిత్తూరు జిల్లాలో లోకేశ్ అడుగడుగునా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో దాదాపు 5 నియోజకవర్గాల్లో పాదయాత్రకు సరైన స్పందన రాలేదు. ఇలాగే కొనసాగితే, పాదయాత్ర చాప చుట్టేయ్యడం ఖాయమనుకుంటున్న తరుణంలో పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవడంతో యువగళానికి ఊతం దొరికినట్టయింది. ఎమ్మెల్సీ ఎన్నికల విజయం తర్వాత ఉమ్మడి అనంతపురం చేరుకున్న పాదయాత్రకు జనం చీమల దండులా రావడం మొదలయ్యింది. పాదయాత్ర చేసిన నియోజకవర్గాల్లో స్థానిక సమస్యల్ని ప్రస్తావించడం, స్థానిక ఎమ్మెల్యేల బాగోతాలు బయటపెట్టి, వారిని టార్గెట్ చేయడం ద్వారా లోకేశ్ కార్యకర్తల్లో భయాన్ని తొలగించి, చైతన్యం నింపగలిగారు. స్థానిక సమస్యలపై మాట్లాడుతుంటే, లోకల్ నాయకులే ఆశ్చర్యపోయిన ఘటనలు కూడా ఉన్నాయి. ఈ విషయంలో ఆయన టీమ్‌ని మెచ్చుకోవాల్సిందే. ప్రజల్లో ఉంటున్న బలమైన నాయకులు ఎవరు? కార్యకర్తలకు అండగా ఉంటున్న నాయకులు ఎవరో గుర్తించడానికి ఈ పాదయాత్ర ఒక అవకాశం ఇచ్చింది. ఇప్పటి వరకు 77 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగిన ఈ పాదయాత్రలో లోకేశ్ కోటి మంది ప్రజలతో కనెక్ట్ అయినట్టు టీడీపీ ప్రకటించుకున్నా... క్షేత్రస్థాయిలో అంతమందిని ప్రభావితం చేసినట్టుగా ఎలాంటి ప్రకంపనలూ కనిపించడం లేదు. ఇది నిజంగా అతిశయోక్తే! కానీ, ఇదే స్ఫూర్తితో కొనసాగిస్తూ, చాప్టర్-2 పాదయాత్రను పూర్తి చేస్తే, కోటిమందిని ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదు.185 మండలాలు, మున్సిపాలిటీలు, 1675 గ్రామాల్లో



ఇప్పటివరకు లోకేశ్ పాదయాత్ర చేశారు. ఇందులో 64 బహిరంగ సభలు,132 ముఖాముఖి సమావేశాలు, 8 రచ్చబండ, 10 ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి వివిధ వర్గాల ప్రజల సమస్యల్ని తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సమావేశాల ప్రసంగాల్లో లోకేశ్ మాట తీరులో కొంత వరకు మార్పు వచ్చింది. అయితే ఆయన ప్రస్తావిస్తున్న అంశాలు మెరుగ్గానే ఉంటున్నప్పటికీ మాటల్లో మాత్రం తడబాట్లతో పాటు గ్రాంథిక పదాలు దొర్లుతూనే ఉన్నాయి. ఎవరో రాసిచ్చింది బట్టీపట్టినట్టు, కృత్రిమంగా మాట్లాడటం, పదాలను స్పష్టంగా పలకకపోవడం ఇంకా మైనస్‌గానే ఉంది. లోకేశ్ నిర్వహిస్తున్న ముఖాముఖి కార్యక్రమాల్లోనూ ఈవెంట్ మేనేజ్ మెంట్ తాలూకు కృత్రిమ పోకడలు స్పష్టంగా కనపడుతున్నాయి. 'షో టైం కన్సెల్టెన్సీ' వారు సినిమా సెట్లకు బదులు ఈ కార్యక్రమాలకు సహజత్వాన్ని అద్దగలిగితే, లోకేశ్ ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశాలు పెరుగుతాయి. లోకేశ్ నిర్వహిస్తున్న ముఖాముఖి కార్యక్రమాల్లో స్క్రిప్ట్ ప్రకారం ప్రశ్నలు అడగానికి మనుషులను సెట్ చేసుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. అభిమానంతో ఈ కార్యక్రమాలకు వచ్చిన వాళ్లకు మైక్ దొరకని సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇక, పాదయాత్ర రూట్ మ్యాప్‌లో ఎన్టీఆర్ పుట్టిన 'నిమ్మకూరు'ని చేర్చితే సెంటిమెంట్ పండేది. కానీ, పాదయాత్రలో ఇది కూడా ఒక పొరపాటుగానే మిగిలిపోయింది.యువగళం పాదయాత్ర కేవలం యువతకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు సీనియర్స్ పెదవి విరుస్తున్నారు. పాదయాత్రను గమనిస్తే యువత కంటే, నడి వయస్కులే ఎక్కువ మంది లోకేశ్ వెంట నడుస్తున్నారు. కాబట్టి, తమను దూరం పెడుతున్నారనే భావన సీనియర్ నాయకులు, కార్యకర్తల్లో పెరగకుండా లోకేశ్ జాగ్రత్తలు తీసుకోవాలి. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలే ఆ పార్టీకి వెన్నెముక. ఇప్పుడు పాదయాత్రకు తరలివస్తున్న వారిలో కూడా సింహభాగం బీసీలదే. గత ఎన్నికల్లో బీసీలే అవతలి గట్టున ఉండి వైఎస్సార్సీపీని గెలిపించారు. కాబట్టి, తిరిగి బీసీలను ఆకట్టుకోవాలంటే, కేవలం మాటలతో సరిపెట్టకుండా, బీసీల కోసం ప్రత్యేక పథకాన్ని స్పష్టమైన ప్రణాళికతో ప్రకటించాలి. కానీ, లోకేశ్ ఆ దిశగా ఒక కార్యాచరణ ప్రకటించకపోవడం, టీడీపీకి నష్టం చేసే అవకాశం ఉంది.

ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ప్రజలను ఆకట్టుకోవడానికి పాదయాత్ర నుంచి వినూత్న నినాదాలు, విభిన్న కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి లోకేశ్ 400 రోజుల పాదయాత్ర చేస్తుంటే, 70 ఏళ్ల చంద్రబాబు ఎండనక, వాననక కష్టపడుతున్నారు. పార్టీ నాయకులు మాత్రం కడుపులో చల్ల కదలకుండా, వీరిద్దరి కష్టంతోనే అధికారంలోకి వచ్చేద్దామని స్వార్థపూరితంగా ఆలోచిస్తున్నారు. రానున్న వంద రోజులు ఎవరి నియోజకవర్గాల్లో వారు ప్రజలకు చేరువైతేనే, లోకేశ్, చంద్రబాబుల కష్టానికి ప్రతిఫలం దక్కుతుందనేది చేదు నిజం.200 రోజుల్లో చాప్టర్-1 యువగళం పాదయాత్ర ముగిసింది. ఇంకా 200 రోజుల యువగళం చాప్టర్ -2 మిగిలి ఉంది. చాప్టర్ -2లో పాదయాత్ర ఉభయ గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్రలో కొనసాగుతుంది. జనసేనతో పొత్తు, స్పెషల్ 'క్యామియో' ని తలపించే పవన్ కళ్యాన్ ప్రభావం వల్ల ఈ జిల్లాల్లో జరిగే పాదయాత్ర రసవత్తరంగా మారబోతుంది. ఈ నేపథ్యంలో మొదటి భాగంలో జరిగిన తప్పులు సరిదిద్దుకుని, రెండో భాగంలో నడుచుకుంటే 2024లో 'సైకిల్ బొమ్మ' బ్లాక్ బస్టర్ అవ్వొచ్చు!

# కాంగ్రెస్ లో పాలేరు పంచాయితీ

**ఖమ్మం, సెప్టెంబర్ 2:**

ఒకరేమో ఓ పార్టీకి అధ్యక్షురాలు.. పాలేరు సీటు నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు.. ఇప్పుడు కాంగ్రెస్‌లో పార్టీ విలీనంకోసం సిద్ధమవుతున్నారు.. మరొకరెమో పాలేరు నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్‌లో జాయిన్ అయ్యారు.. ఇంకొకరు పార్టీలో జాయిన్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారు.. కానీ.. పాలేరు సీటే కావాలంటూ డిసైడ్ అయ్యారు. సీటు ఒక్కటే.. ముగ్గురు అభ్యర్థుల పోటీ.. తెలంగాణ కాంగ్రెస్‌లో ఖమ్మం జిల్లా పాలేరు సీటు కీలకంగా మారింది. ఈ సీటు కోసం?షర్మిల, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పోటీ పడుతున్నారు. ఈ ముగ్గురు కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. పాలేరు సీటు కోసం మొదటి నుంచి ఆశ పెట్టుకున్న షర్మిల, ఏకంగా తన పార్టీనే కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకు సిద్ధమయ్యారు. ఇక కొన్ని తనకు, తన అనుచరులకు కొన్ని సీట్లు ఇవ్వాలని, ముందే క్లారిటీతో కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చలు జరిపి..పార్టీలో చేరిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా పాలేరు నుంచే పోటీకి సై అంటున్నట్లు సమాచారం. ఇక ఇటీవల బీఆర్ఎస్ నుంచి టిక్కెట్ ఆశించి, భంగపడిన మరో నేత తుమ్మల నాగేశ్వరరావు కూడా కాంగ్రెస్‌లో చేరి, పాలేరు నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. దాంతో హస్తం పార్టీలో పాలేరు టిక్కెట్ పంచాయతీ ఇప్పుడు బెంగళూరుకు చేరింది. తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన డీకే శివకుమార్ దగ్గరికి పాలేరు పంచాయతీ చేరింది. అటు షర్మిల, ఇటు తుమ్మలతో వరుస భేటీలతో డీకే శివకుమార్ బిజీ అయ్యారు. ఇంతకీ.. పాలేరు టిక్కెట్‌ను ఎవరికిస్తారనే దానిపైనే సస్పెన్స్ కొనసాగుతోంది.ఓ వైపు షర్మిల డీకే శివకుమార్‌తో భేటీ అయి, పాలేరు విషయంపై స్పష్టత కోసం ప్రయత్నిస్తున్నారు. మరోవైపు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి.. తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అయితే పాలేరుపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరడంతో, ఏకంగా ఈ పంచాయితీ డీకే దగ్గరికి చేరింది. ఆయనతో రేవంత్, తుమ్మల భేటీ తర్వాత దీనిపై అధిష్ఠానంతో మాట్లాడే అవకాశం ఉంది. ఆ తర్వాతే తుమ్మలకు స్పష్టమైన హామీ ఇచ్చే ఛాన్స్ ఉంది.డీకేతో భేటీ తర్వాత, పాలేరుపై క్లారిటీ వస్తే తుమ్మల త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. ఇక తన అనుచరులతో కలిసి పాలేరులో బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉందని ఆయన వర్గీయులు చెబుతున్నారు. అదే జరిగితే, మరి షర్మిల ఏం చేయబోతున్నారు..? అధిష్ఠానం నుంచి ఆమెకు హామీ రాకపోతే సొంతగా బరిలో దిగుతారా..? లేక ఎంపీగా పోటీ చేస్తారా..? అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఒకవేళ తుమ్మలకు సీటు ఖరారైతే, పొంగులేటి ఏం చేయబోతున్నారనేది ఆసక్తిగా మారింది.తెలంగాణ రాజకీయాలపై తుమ్మలకు అపారమైన అనుభవం ఉంది. అనుచరులు కూడా కాంగ్రెస్‌లోకే వెళ్లాలని పట్టుబడుతున్నారు. నియోజకవర్గాలు, మండలాల వారీగా అనుచరులతో సమావేశమవుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ముఖ్యనేతలతో తుమ్మల వరుసగా భేటీ అవుతున్నారు. నిన్న రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరావుతో భేటీ అయ్యారు. పాలేరు నుంచే పోటీ చేస్తానని అధిష్ఠానం ముందు తుమ్మల ప్రతిపాదన తీసుకొచ్చినట్లు సమాచారంరేవంత్, డీకేతో భేటీ తర్వాత తుమ్మల బెంగళూరు నుంచి నేరుగా ఖమ్మం వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత అనుచరులతో మంతనాలు జరిపి.. రేపు తుది నిర్ణయం చెప్పబోతున్నట్లు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో తుమ్మల రాక కోసం అనుచరులు ఎదురుచూస్తున్నారు. అయితే, తుమ్మలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలెంటీ..? తుమ్మల డిమాండ్స్ ఏంటి అనేది హాట్ టాపిక్ గా మారింది.

# మళ్లీ పెరుగుతున్న అద్దెలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:**

రోనా మహమ్మారి యావత్ ప్రపంచాన్ని ఎంతలా అతలాకుతలం చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆర్థిక వ్యవస్థ నుంచి ఆరోగ్యం వరకు అన్నింటిపై ప్రభావం పడింది. లాక్‌డౌన్ కారణంతో అన్ని రంగాలు కుదేలయ్యాయి. ముఖ్యంగా కరోనా కాటుకు బలైన రంగాల్లో రియల్ ఎస్టేట్ ఒకటి. దాదాపు రెండేళ్లు రియల్ ఎస్టేట్ రంగం కోలుకోని దెబ్బతింది. మరీ ముఖ్యంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌పై భారీగా ప్రతికూల ప్రభావం పడింది.ఇక వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ సంస్కృతి ఇంటి అద్దెలపై ప్రభావం చూపింది. హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేసే ఐటీ ఎంప్లాయిస్ చాలా వరకు సొంతూళ్లకు వెళ్లిపోయారు. ఇంటి నుంచే ఉద్యోగం చేసే వెసులు బాటు కలగడంతో గ్రామాలకు తిరుగు ప్రయాణం పట్టారు. దీంతో నగరంలో అద్దె ఇల్ల ముందు భారీగా టు లెట్ బోర్డ్స్ వెలిశాయి. ఒక్కసారిగా ఇళ్లన్నీ ఖాళీ కావడంతో తీవ్ర ప్రభావం పడింది. ఇంటి యజమానులు అద్దె తగ్గించుకునే పరిస్థితి వచ్చింది. అయితే ప్రస్తుతం క్రమంగా పరిస్థితుల్లో మార్పులు కనిపిస్తున్నాయి. కరోనా పూర్తిగా తగ్గిపోవడం, మళ్లీ ఉద్యోగులు ఆఫీసులకు వెళుతుండడంతో ఇంటి అద్దెలకు డిమాండ్ పెరుగుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ వెస్ట్ కారిడార్‌లో ఇంటి అద్దెలు భారీగా పెరిగాయని కొత్త సర్వేలో తేలింది. ఈ ఏడాది జనవరి, జూన్ మధ్య సగటున ఇంటి అద్దెలు 11 శాతం పెరిగాయి. ముఖ్యంగా గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, మాదాపూర్, కూకట్‌పల్లి వంటి ప్రాంతాల్లో ఈ ధోరణి అధికంగా కనిపించింది. ప్రముఖ రియల్ ఎస్టేట్ యాప్ నో బ్రోకర్ సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ముఖ్యంగా నగరంలోని గేటెడ్ కమ్యూనిటీలలో ఈ ట్రెండ్ ఎక్కువగా కనిపిస్తోంది. ఐటీ కంపెనీలకు సమీపంలో ఉండడంతో ఈ ప్రాంతాలకు సహజంగానే డిమాండ్ పెరిగింది.ఈ ప్రదేశాల నుంచి ఆఫీసులకు తక్కువ ప్రయాణ సమయం ఉండడం, మెరుగైన సౌకర్యాలు, భద్రతపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకపోవడంతో డిమాండ్ పెరిగినట్లు సర్వేలో తేలింది. పరిస్థితులు మళ్లీ యథా స్థితికి రావడంతో చాలా మంది ఇంటి యజమానులు అద్దెలను పెంచారు. సర్వే ప్రకారం నగరంలో ఇంటి అద్దెలు పెరిగిన నేపథ్యంలో 62 శాతం మంది యజమానులు కొత్త పెట్టుబడులు పెట్టాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే భూముల ధరలు కూడా ఊహించని స్థాయిలో పెరగడంతో తమ ప్రాపర్టీపై మెరుగైన రాబడిని పొందగలమని యజమానులు నమ్ముతున్నారు. ఇక ఈ సెంటిమెంట్ కేవలం హైదరాబాద్‌కు మాత్రమే పరిమితం కాకుండా.. ఢిల్లీలోనూ కనిపిస్తోంది.

# అల్పాహార పథకంపై తెలంగాణ స్టడీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:**

తమిళనాడు రాష్ట్రంలో అల్పాహార పథకం అమలు అవుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ అల్పాహార పథకంపై తెలంగాణ సర్కారు అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్ర ఉన్నత అధికారులు చెన్నై వెళ్లారు. ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సభర్వాల్, ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, సీఎం పేషీ అధికారిణి ప్రియాంక వర్ఘీస్, సీనియర్ సిటిజన్ల శాఖ ప్రత్యేక కార్యదర్శి భారతి హ్వాళికేరి, మహిళలు, దివ్యాంగులు.. తదితరులు రాయపురంలోని వంటశాలను పరిశీలించారు. అల్పాహారం తయారు చేసేందుకు కావాల్సిన సామగ్రి, పాఠశాలలకు ఎలా చేర్చాలి వంటి విషయాలను తెలుసుకొని.. అల్పాహారం రుచి చూశారు. తర్వాత రాయపురం ఆరత్తూన్ రోడ్డులోని కార్పొరేషన్ ఉర్దూ పాఠశాలకు వెళ్లిన ఈ అధికారులు అందరూ... విద్యార్థులకు అల్పాహారం నాణ్యత, పంపిణీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అల్పాహారం పథకం ద్వారా ఎంత మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు, ఈ పథకంపై విద్యార్థుల తల్లిదండ్రుల స్పందన ఎలా ఉంది అని పథకం సమన్వయ అధికారి ఇళమ్ భగవత్, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.జస్టిస్ పార్టీ పాలన ప్రారంభం నుండి 2021 వరకు తమిళనాడులో కేవలం మధ్యాహ్న భోజన పథకాలు మాత్రమే ఉన్నాయి. కానీ వందేళ్ల తర్వాత అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇదే విషయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఈ అల్పాహార పథకం ప్రతిరోజూ 17 లక్షల మంది విద్యార్థుల ఆకలిని తీరుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఆకలితో ఉన్నారనే వార్తలు రాకూడదని.. వారు చదువుకునేందుకు కావాల్సిన అన్నింటిని తమ సర్కారు అందజేస్తుందని పేర్కొన్నారు

# పమాద బాధితులను ఆదుకున్న మంత్రి గుడివాడ

**అనకాపల్లి**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని తన వాహనంలో హాస్పిటల్ కు తరలించి ఆదుకున్నారు మంత్రి గుడివాడ అమర్నాథ్. సాలాపువానిపాలెం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించిని మంత్రి కారు దిగి అక్కడకు వెళ్లి క్షతగాత్రులతో మాట్లాడారు. వారిని తన సొంత కారులో అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కు పంపించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ కు ఫోన్ చేసి



గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు.

# ప్రేమ కోసం పాకిస్తాన్ 2 హైదరాబాద్

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:**

హైదరాబాద్ లో ఆధార్ కార్డు తీసుకునేందుకు ప్రయత్నించిన ఓ పాకిస్థానీ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. అయితే ఇతను కూడా ఓ ప్రేమ కథలో భాగంగా ఇండియాలో చొరబడ్డాడన్న కథలు చెబుతున్నారు. ఇందులో నిజం ఎంత ఉందో కానీ పాకిస్తానీ వ్యవహారం భద్రతా వర్గాల్లోనూ సంచలనంగా మారింది. పాకిస్థాన్ లోని ఖైబర్ పఖ్తూంఖ్వా కు చెందిన ఫయాజ్అహ్మద్ ఉపాధి కోసం 2018 దుబాయ్ కి వెళ్లాడు. అక్కడ ఓ కంపెనీలో అతను పనికి కుదిరాడు. హైదరాబాద్ బహదూర్ పుర ఠాణ్ పరిధిలోని కిషన్ బాగ్ చెందిన నేహా ఫాతిమా కూడా ఉపాధి కోసం దుబాయి వెళ్లింది. ఆమె అక్కడ ఉద్యోగం వెతుక్కోవడంలో ఫయాజ్ అహ్మద్ సాయం చేశాడు. తను పని చేస్తున్న కంపెనీలోనే ఉద్యోగం ఇప్పించాడు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య ప్రేమ చిగురించింది. దీంతో 2019లో వారు పెళ్లి చేసుకున్నారు. వారికి మూడేళ్ల కుమారుడు ఉన్నారు. ఆ తర్వాత ఫాతిమా కుమారిడితో ఇండియాకు వచ్చింది. ఫయాజ్ అహ్మద్ కూడా పాకిస్థాన్ కు వెళ్లిపోయాడు. ఫాతిమా తల్లిదండ్రులు పాకిస్థాన్ లోని ఫయాజ్ ను సంప్రదించారు. ఇండియాకు రావాల్సిందిగా కోరారు. తాము ఇక్కడ అన్ని చూసుకుంటామని ఫయాజ్ కు హామీ ఇవ్వడంతో ఫయాజ్ 2022లో ఎలాంటి గుర్తింపు పత్రలు లేకున్నా నేపాల్ వెళ్లాడు. అక్కడికి ఫాతిమా తల్లితండ్రులు జుబేర్ షేక్, అఫ్జల్ బేగం వెళ్లారు. ఫయాజ్ తో మాట్లాడి అక్రమంగా అతన్ని ఇండియాకు తీసుకొచ్చారు. ఫయాజ్ ఏడాది కాలంగా హైదరాబాద్ లోని కిషన్ బాగ్ లో ఉంటున్నాడు. హైదరాబాద్ లోనే పని చేసుకుంటున్నాడు. పాకిస్థానీ అయిన ఫయాజ్ కు భారతీయుడిగా గగుర్తింపు పత్రాలు ఇప్పించాలని అత్తామామలు ప్రయత్నించారు. ఆధార్ కార్డు కోసం ఫయాజ్ ను మాదాపూర్ లోని ఓ ఆధార్ కేంద్రానికి తీసుకెళ్లారు. తమ కుమారుడు గౌస్ పేరిట రిజిస్టర్ చేసేందుకు ప్రయత్నించారు. ఫేక్ బర్త్ సర్టిఫికేట్ సడ్మిట్ చేశారు. అనుమానం వచ్చిన ఆధార్ నిర్వహకులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో విషయం బయటకు వచ్చింది. పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఫయాజ్ నుంచి పోలీసులు పలు విషయాలపై ఆరా తీశారు. ఇదే సమయంలో సదరు యువతి పోలీస్ స్టేషన్ దగ్గరకు వచ్చింది. మహ్మద్ ఫయాజ్ ను చూపించాలని పోలీసులను వేడుకుంది. అయితే, ఫయాజ్ నుంచి పూర్తి విషయాలు తీసుకున్న తర్వాతే.. పూర్తి వివరాలను వెల్లడించనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. పాకిస్థాన్ నుంచి సీమా హైదర్ అనే మహిళ తన నలుగురు పిల్లలతో పబ్జీలో పరిచయమై యువకుడి కోసం అక్రమంగా ఉత్తరప్రదేశ్ వచ్చిన ఇష్యూ ఇంకా దేశం మరిచిపోలేదు. అయితే, అంజు అనే 35 ఏళ్ల భారతీయ మహిళ.. తన ఫేస్‌బుక్ స్నేహితుడు నస్రుల్లా ఖాన్ ను కలిసేందుకు పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్ లోని దీర్ నగరానికి వెళ్లింది. ఇప్పుడీ ఫయాజ్ వ్యవహారం హాట్ టాపిక్ అవుతోంది.

# కనిపించని వాన జాడ....

**నిజామాబాద్, సెప్టెంబర్ 2:**

వర్షాకాలం వచ్చింది. మొదట్లో కాస్త ఆలస్యంగా వానలు కురిసినప్పడికీ.. ఆ తర్వాత భారీ వర్షాలు కురిశాయి. మళ్లీ వరుణుడు కనిపించకుండా పోయాడు. ఎండాకాలంలో మండినంత స్థాయిలో సూర్యుడు మండిపోతున్నాడు. వానాకాలం సీజన్ మూడు నెలలు గురువారం రోజుతో ముగిసిపోయాయి. దీంతో అన్నదాతలు ఆగమైపోతున్నరు. పంట సాగులో తెగ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జూన్ నెల వర్షాభావంతో మొదలు కాగా.. జులైలో అధిక వర్షాలు, వరదలు సాగుకు తాత్కాలికంగా ఆటంకంగా మారాయి. అయితే వర్షాలు పడినప్పుడు నిండిన వాగులు, వంకలు, చెరువుల వల్ల కొద్దో గొప్పో పంటలసాగు మొదలు అయింది. ప్రస్తుతం వరినాట్లు కూడా పూర్తి అవుతున్నాయి. మొక్కజొన్న, పత్తి వంటి ఇతర పంటలు మొలకల దశలో ఉన్నాయి. వీటికి వర్షాల అవసరం ఎక్కువగా ఉంది. కానీ ఆగస్టు నెలలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. సెప్టెంబర్ నెల మొదటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 2వ తేదీ శనివారం రోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కుమురం భీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి తదితర జిల్లాల్లో పెద్ద ఎత్తున వర్షాలు కురుస్తాయని రైతులు సంబురపడిపోతున్నారు. ఈ ఏడాది వర్షా కాలంలో మొత్తం అంటే 92 రోజుల్లో 43 రోజుల పాటు వర్షాలు కురిశాయి. 579.9 మిల్లీ మీటర్ల వర్షానికి గాను 642.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. ఇలా 12 శాతం అధిక వర్షపాతం నమోదైంది. సంఖ్యల పరంగా చూస్తుంటే వర్షం ఎక్కువగా నమోదు అయినట్లు కనిపిస్తున్నా.. ఒక నెలలో అతివృష్టి తప్పు అవసరమైన సమయాల్లో అసలు వర్షమే కురవలేదు. ఇప్పటి వరకు 13 జిల్లాల్లో మాత్రమే అధిక వర్షపాతం నమోదు అయింది. యాదాద్రి భువనగిరి, కరీంనగర్, వరంగల్, జగిత్యాల, హన్మకొండ, జనగామ, పెద్దపల్లి, భూపాలపల్లి, వికారాబాద్, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, మెదక్, నిర్మల్ జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదు అయింది. నల్గొండ, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్, హైదరాబాద్, కామారెడ్డి, వనపర్తి, మహబూబాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నారాయణపేట, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో సాధారణ వర్షపాతం మాత్రమే నమోదు అయింది. జూన్‌లో 129.4 మిల్లీ మీటర్లకు 72.6 (44 శాతం లోటు) మిల్లీ మీటర్లకు వర్షం పడింది. జులై నెలలో 229.1 మిల్లీ మీటర్లకు గాను 489.9 మి.మీ. వర్షం పడింది. ఇది సాధారణం కంటే 114 శాతం అధికం. అలాగే ఆగస్టు నెలలో 217.4 మిల్లీ మీటర్లకు గాను 80 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఇది 63 శాతం లోటు. మూడు నెలల్లో.. ఖమ్మం జిల్లాలో 15 శాతం, నల్గొండలో 14 శాతం, సూర్యాపేటలో 13 శాతం, జోగులాంబ గద్వాలలో 5 శాతం లోటు వర్షపాతం నమోదు అయింది. అతి తక్కువగా హైదరాబాద్‌లో 22 రోజులు మాత్రమే వర్షం కురిసింది. నాగర్ కర్నూల్ లో 25, రంగారెడ్డిలో 26, వనపర్తిలో 27, మహబూబ్ నగర్ 28, యాదాద్రి, వికారాబాద్‌లలో 29 రోజుల చొప్పున వర్షం పడింది. ములుగు జిల్లాలో అత్యధికంగా 47 రోజుల పాటు వర్షపాతం నమోదు అయింది. భద్రాద్రి జిల్లాలో 45 రోజులు, ఆదిలాబాద్‌లో 42 రోజుల పాటు వర్షం పడింది. రాష్ట్రంలో 612 మండలాలకు గాను 19 చోట్ల అత్యధికంగా, 228 మండలాల్లో అధికంగా, 302 మండలాల్లో సాధారణంగా వర్షం పడింది. 63 మండలాల్లో లోటు వర్షపాతం నమోదు అయింది.

# శాఖల మధ్య సమన్వయం-రైతుల పాలిట శాపం

**వరంగల్, సెప్టెంబర్ 2:**

రాష్ట్రంలో రూ. లక్ష లోపు పంట రుణాల మాఫీకి ప్రభుత్వం బ్యాంకుల్లో నిధులు జమ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ రుణ మాఫీ ప్రయోజనాన్ని కొందరు రైతులు మాత్రం అందుకోలేకపోతున్నారు. వ్యవసాయశాఖ, బ్యాంకుల మధ్య సమన్వయ లోపం వల్లే ఈ పరిస్థితి తలెత్తినట్లు అధికారులు చెబుతున్నారు. బ్యాంకు నిబంధనల ప్రకారం పంట రుణ ఖాతా కాల పరిమితి 5 సంవత్సరాలు. ఆ మేరకు పంట రుణాన్ని రైతులు ఐదేళ్ల పాటు రీషెడ్యూలు చేసుకోవచ్చు. ఆయా అప్పులు తీర్చి కొత్త ఖాతా తెరవాలి. ఇలా ఐదేళ్ల కాలంలో ఎంతో మంది రైతులు పాత ఖాతాలు మూసేసి కొత్త ఖాతాలు తెరిచి వాటి ద్వారా రుణాలు తీసుకున్నారు. ఖాతా మూసివేత, కొత్త ఖాతా ఓపెనింగ్ లాంటి వివరాలను పంటరుణమాఫీ వెబ్ సైట్లో అప్‌డేట్ చేయాలని బ్యాంకులకు ప్రభుత్వం సమాచారం ఇచ్చింది. కానీ ఈ ప్రక్రియ సజావుగా జరుగుతుందా లేదా అనేది మాత్రం పట్టించుకోలేదు. దీంతో చాలా బ్యాంకులు ఈ ప్రక్రియను పూర్తి చేయలేదు. దీంతో ఆయా రుణ ఖాతాలకు సంబంధించి ప్రభుత్వం జమ చేసిన రుణమాఫీ సొమ్ము.. తిరిగి ట్రెజరీకి వెళ్లిపోయింది. రైతులకు మాత్రం రుణమాఫీ అయినట్లు సమాచారం వచ్చింది. కానీ బ్యాంకులకు వెళ్తే ఇంకా రుణమాఫీ కాలేదని చెబుతున్నారు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఎన్నికలు ఉండొచ్చని అంటున్నారు. ఈ కాలంలో ఎన్నికల కోడ్ వస్తే.. వెనక్కి వెళ్లిన రుణమాఫీ నిధులు మళ్లీ ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. 2014 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2018 డిసెంబర్ 11వ తేదీ నాటికి రాష్ట్రంలో పంట రుణాలు తీసుకున్న, రీషెడ్యూలు చేసుకున్న రైతులకు రూ. లక్ష వరకు రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ బ్యాంకుల నుంచి వివరాలు తీసుకుంది. సాఫ్ట్‌వేర్ సాయంతో కుటుంబానికి రూ. లక్ష చొప్పున రుణమాఫీ చేసేలా అర్హులను ఎంపిక చేసింది. 42.56 లక్షల మందికి రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించింది.మొదట రూ.37 వేల లోపు రుణాలు ఉన్న 7,19,488 మంది రైతుల కోసం రూ.1943.64 కోట్లు బ్యాంకులకు చెల్లించింది రాష్ట్ర సర్కారు. ఆగస్టు 3వ తేదీన రూ. 41 వేల లోపు రుణాలు ఉన్న 62,758 మంది రైతులకు రూ. 237.85 కోట్లు విడుదల చేసింది. ఆగస్టు 4వ తేదీన రూ.43 వేల లోపు రుణాలు ఉన్న 31,339 మంది రైతులకు రూ.126.50 కోట్లు రిలీజ్ చేసింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున రూ.99,999 పంట రుణాలు ఉన్న 9,02,843 మంది రైతుల ఖాతాలకు రూ.5,809.78 కోట్లు జమ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఇలా దాదాపు 17 లక్షల మంది రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ దాదాపు రూ. 8 వేల కోట్లను బ్యాంకుల్లో జమ చేసింది.పాత రుణ ఖాతాలు మూసేసి కొత్తవి తెరచినప్పుడు బ్యాంకులు లేదా వ్యవసాయ శాఖ అధికారులు వాటిని నమోదు చేయాలి. బ్యాంకర్లు అప్‌డేట్ చేసేందుకు ప్రయత్నిస్తే వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని వస్తోంది. వారిని అడిగితే.. మాకేం సమాచారం లేదు.. మీరే అప్‌డేట్ చేసుకోవాలని బ్యాంకర్లకు చెబుతున్నారు.

# ఆన్ లైన్ లోనే ఓపీ....

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:**

ప్రభుత్వాసుపత్రులు, ప్రైవేటు ఆస్పత్రులకు... ఇలా ఎక్కడికి ఓపీ కోసం వెళ్లినా చీటీలు తీయడం మనందరికీ తెలిసిందే. కానీ తెలంగాణ సర్కారు... ప్రభుత్వ ఆసుపత్రుల్లో చీటీలు తీసే విధానాన్ని రద్దు చేయబోతుంది. ఆన్ లైన్ ద్వారానే ఓపీ చీటీలు తీసుకొని సేవలను వినియోగించుకునే వీలు కల్పిస్తోంది. ఈ విధానాన్ని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో ఇప్పటికే అమల్లోకి తెచ్చింది. ఇతర ఆస్పత్రులకు కూడా ఈ విధానాన్ని విస్తరించనుంది. ఈ విధానంలో సర్కారు దవాఖానాల్లో రోగి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి ఆధార్ అనుసంధానం చేస్తారు. ఇలా వైద్యసేవలు అందిస్తున్నారు. ఎవరైనా ఏదో సమస్యతో ఆసుపత్రికి వెళ్లినప్పుడు కచ్చితంగా చీటీ తీసుకోవాల్సి ఉంటుంది. అందులో సూచించిన మేరకు ఆరోగ్య సమస్యల ఆధారంగా ఆయా వైద్యుల వద్దకు వెళ్లి చూపించుకునే వాళ్లు. ఇవన్నీ మాన్యువల్ గానే జరిగేవి. రోగికి సంబంధించిన వివరాలు, ఆరోగ్య సమస్యలు, సిఫార్సు చేసిన వైద్య పరీక్షలు, తర్వాత రావాల్సిన సమయం, వైద్యం, ఆరోగ్య సమాచారం అంతా ఆ కాగితాల్లోనే ఉండేది. ఆసుపత్రికి వచ్చిన ప్రతీ సారి దీన్ని తీసుకు వస్తే దాని ఆధారంగా వైద్యులు చికిత్స చేసేవారు. రికార్డు తీసుకురాకున్నా, మర్చిపోయినా, అది పోయినా మళ్లీ ఓపీ తీసుకొని వైద్య సేవలు పొందాల్సి ఉంటుంది. కానీ ఇకపై అలా చీటీలు పట్టుకు రావాల్సిన పని లేకుండా చేసింది సర్కారు. మొదటి సారి మనం ఆస్పత్రికి వెళ్లినప్పుడు వ్యక్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఈక్రమంలోనే రోగికి సంబంధించి ఒక సీఆర్ నంబర్ జనరేట్ అవుతుంది. ఆ వ్యక్తి ఎప్పుడు ఆసుపత్రికి వచ్చినా ఈ నంబర్ ద్వారానే వైద్య సేవలు అందుతాయి. రోగికి సంబంధించిన వివరాలన్నీ ఆన్ లైన్‌లో ఎప్పుడూ ఉంటాయి. ఆ వ్యక్తి తర్వాత ఆసుపత్రికి వస్తే ఆధార్ లేదా సీఆర్ నంబర్ నమోదు చేస్తే రోగికి సంబంధించిన పూర్తి రికార్డు వైద్యులకు అందుబాటులోకి వస్తుంది. దీంతో ఆ వ్యక్తి గతంలో ఎలాంటి సమస్యతో వచ్చారు, ఎవరు చికిత్స చేశారు, ఎలాంటి చికిత్స అందించారు వంటి వివరాలు అన్ని పూర్తిగా తెలుస్తాయి. దాన్ని బట్టి వాళ్లు వైద్యం చేయడానికి కూడా చాలా వీలు ఉంటుంది.వేరే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా ఈ వివరాలన్నీ అందుబాటులో ఉండటం వల్ల చికిత్స చాలా సులువు అవుతుంది. రోగి వేలి ముద్రతో కూడా వివరాలు అందుబాటు లోకి వచ్చేలా అధికారులు ఏర్పాటు చేశారు. రెండోసారి ఆసుపత్రికి వచ్చినపుడు ఆస్పత్రి సిబ్బంది... ఆధార్ సంఖ్య నమోదు చేసి ఆన్ లైన్ ఓపీ ఇస్తారు. ఈ – సుశ్రూత్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో వైద్య రికార్డులు అన్నీ అనుసంధానం చేయబడి ఉంటాయి. సర్కారు దవాఖానాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ద్వారా ఓపీ వివరాలు నమోదు చేస్తున్నారు.ఎప్పుడు ఆస్పత్రికి వెళ్లినా ఫైళ్లను తీసుకెళ్లే బాధ తప్పుతుంది. అది పోతుందేమో అనే టెన్షన్, పాడవుతుందనే బాధ లేకు పోతుంది. ముఖ్యంగా మాన్యువల్ రికార్డులతో అసలు పనే ఉండదు. ఎవరైనా రెండో సారి ఆస్పత్రికి వెళ్తే.. ఆలస్యం కాకుండా వెంటనే వైద్య సేవలు పొందవచ్చు. చికిత్స, వైద్యం, మందుల వివరాలను ఎప్పుడు కావాలన్నా పరిశీలిం చుకోవచ్చు. ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో నైనా ఈ రికార్డు అందు బాటులో ఉంటుంది. ఒక్కసారి వివరాలు నమోదు చేసుకుంటే సరిపోతుంది. పదే పదే చేసుకోవాల్సిన పని లేదు. 'ఈ-సుశ్రూత్' యాప్‌లో వివరాలు ఉండటంతో ఏ ఆస్పత్రికి వెళ్లినా వైద్యులు చికిత్స అందిస్తారు. అయితే వైద్యులు ఎలాంటి చికిత్స అందిస్తున్నారునే దానిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇతర ఉన్నత వైద్యులు పర్యవేక్షించేందుకు అవకాశం కూడా ఉంటుంది.రాష్ట్రంలోని సర్కారు దవాఖానాల్లో ఓపీ విధానం అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ తెలిపారు. వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఇతర ఆస్పత్రుల్లో కూడా ఈ సేవలు అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. దీని వల్ల మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలు ఉంటుందని.. మొదటి సారి రోగి తన వివరాలను నమోదు చేసుకునే సమయంలో కాస్త రద్దీ ఉన్నప్పటికీ.. ఆ తర్వాత జాప్యం లేకుండా చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే ఈ రద్దీని తగ్గించేందుకు అనేక ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టినట్లు స్పష్టం చేశారు.

# వట్టె జానయ్య యాదవ్ పై కేసులు ఎత్తివేయాలి

**యాదాద్రి**




వట్టే జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఉపాధక్షులు పావిరాల నర్సింహా యాదవ్ డిమాండ్ చేశారు.రామన్నపేట బి ఎస్ పి పార్టీ ఆఫీస్ లో వారు మాట్లాడుతూ బహుజన బిడ్డగా బిసి, ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ వర్గాల ప్రజలకు అండగా ఉంటున్నాడనే,ఉద్దేశ్యం తో అగ్రవర్ణాలకు చెందిన మంత్రి జగదీశ్ రెడ్డి జానయ్య యాదవ్ పై అక్రమ కేసులు పెట్టి, కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.బహుజన బిడ్డలు గా తెలంగాణ రాష్ట్ర సాధాన కోసం,ఉద్యమంలో అనేక కేసులు పెట్టి,నిర్బంధాలు చేసిన మా బహుజనులు ఏనాడు భయపడలేదని బహుజన బిడ్డల పోరాట త్యాగాల ఫలితం వలనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని,తెలంగాణ రాష్ట్రం లో బహుజనులు అణచివేతకు గురి అవుతున్నరని,ప్రస్తుత తరుణంలో బహుజన బిడ్డలను బానిసలుగా చూస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డి ఓటమే ద్యేయంగా పనిచేయుటకు ప్రతి బిసి, ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ వర్గాల బిడ్డలు కంకణ బద్దులై ఉన్నారని అన్నారు.వట్టె జానన్న పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని లేనియడల మంత్రి జగదీశ్ రెడ్డి బహుజనుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. జానన్న గతంలోనే అక్రమాలు చేసి ఉంటే, మంత్రి తన పార్టీలోకి ఏ విదంగా రానిచ్చిండు. ఒక వేల బిఆర్ఎస్ లోకి వచ్చిన తరువాత అక్రమాలు చేస్తే మంత్రి అండతో చేసినట్లేగా ఒక సారి విజ్ఞత కలిగిన సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.మంత్రి జగదీశ్ రెడ్డి , అగ్రకుల అహంకారం తో అణచివేతకు గురి అయిన బిసి, ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ బిడ్డలు ప్రశ్నిస్తే,అక్రమ కేసులు పెట్టడం హాస్యాస్పదంగాఉందన్నారు. బహుజనుల బిడ్డల ఓట్లు వేస్తేనే జగదీశ్ రెడ్డి ఎమ్మెల్యే గా గెలిచి, మంత్రి అయ్యారు అనే విషయం మరిచిపోవద్దు గుర్తుచేశారు.వెంటనే జానయ్య యాదవ్ పై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెల్లి మల్లయ్య యాదవ్ మండల అధ్యక్షులు మేడి సంతోష్ ఉపాధ్యక్షులు గూని రాజు ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ కోశాధికారి గట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు....

# కవర్ బావి లో తొంగి చూసి అకస్మాత్తుగా పడి మృతి

**నాగర్ కర్నూల్**

అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామం లోని గంగంబావి తండా కి చెందిన కేతావత్ రవి నాయక్ గారి కుమారుడు,ప్రణీత్ కుమార్× (6 సం?) వ్యవసాయ భూమిలో కవర్ బావి లో తొంగి చూసి అకస్మాత్తుగా పడిపోవడం అట్టి పరిస్థితుల్లో ఘటన స్థలంలో ఎవరూ లేకపోవడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది అట్టి విషయాన్ని తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ అచ్చంపేట నియోజకవర్గం నాయకులు శ్రీకాంత్ భీమా గారు మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది ,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# వైఎస్సార్ కు షర్మిల నివాళులు

**ఇడుపులపాయ**



ఇడుపులపాయలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల నివాళులర్పించారు. తరువాత ఆమె మీడియాతో మాట్లాడులే ఇవ్వాళ వైఎస్సార్ 14 వ వర్ధంతి. ఇవ్వాల్టి వరకు తెలుగు ప్రజల గుండెల్లో వైఎస్సార్ బ్రతికే ఉన్నారు. వైఎస్సార్ పథకాలు ప్రజలు మరిచిపోలేదు. - వైఎస్సార్ ది మంచి మనసు. వైఎస్సార్ పథకాలు ప్రతి ఇంటికి చేరాయి. వైఎస్సార్ రైతు పక్షపాతి. ఉచిత విద్యుత్ ఇచ్చి రైతుల పట్ల తనకున్న ప్రేమ ఏంటో చూపించాడు. రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశారు. 46 లక్షల పక్కా ఇండ్లు కట్టించాడు. కులాలకు,ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశాడు. వైఎస్సార్ లేని లోటు ఎన్నటికీ తీరనిది. వైఎస్సార్ లేడన్న మాట జీర్ణించుకోలేక 700 వందల మంది చనిపోయారు. వారి ప్రాణ త్యాగం వైఎస్సార్ బిడ్డ ఎన్నటికీ మరిచి పోదు. వారందరికి వైఎస్సార్ బిడ్డ మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తోందని అన్నారు.

# 'హరి హర వీర మల్లు' పోస్టర్ విడుదల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న, క్రిష్ జాగర్లమూడి రచించి, దర్శకత్వం వహిస్తున్న భారీ హిస్టారికల్ డ్రామా 'హరి హర వీర మల్లు' నుంచి అద్భుతమైన బహుమతి లభించింది. ఏ దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మెగా సూర్య ప్రొడక్షన్ పై ఏఎమ్ రత్నం ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం నుండి అద్భుతమైన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో కూడిన ఒక కొత్త పోస్టర్ ఈరోజు విడుదలైంది. శక్తిమంతమైన పోస్టర్‌లో గడ్డంతో ఉన్న పవన్ కళ్యాణ్ ఎరుపు సాంప్రదాయ దుస్తులు, నలుపు పైజామా ధరించి ఉన్నారు. ఆయన చేతిలో దెబ్బలు తిన్న శత్రువులు నేల మీద పడి ఉండటం, మట్టి దుమ్ము లేవడం మనం గమనించవచ్చు. ఈ చిత్రానికి 'ది లెజెండరీ హీరోయిక్ అవుట్‌లా' అని ఉప శీర్షికను జోడించి, 'హ్యాపీ బర్త్ డే పవన్ కళ్యాణ్ గారూ' అని చిత్ర బృందం శుభాకాంక్షలు తెలిపింది.

నేపథ్య సంగీతం పోస్టర్ ను మరింత శక్తిమంతంగా మార్చింది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ మరియు మలయాళ భాషల్లో విడుదల కానున్న ఈ పాన్-ఇండియన్ చిత్రం 17వ శతాబ్దానికి చెందిన చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన ఒక వ్యక్తి కథను చెబుతుంది. ఈ బహుభాషా చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తోంది. మొఘలులు మరియు కుతుబ్ షాహీ రాజుల కాలం నాటి కథాంశంతో రూపొందుతోన్న ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగించనుంది.

ఆ కాలపు చారిత్రక అంశాలకు సంబంధించిన వివరాలు మరియు పరిశోధనలకు గొప్ప ప్రాధాన్యత ఇవ్వబడింది. జాతీయ అవార్డు, అకాడమీ అవార్డు గ్రహీత స్వరకర్త ఎం.ఎం. కీరవాణి శ్రోతలకు విందుగా ఉండేలా అద్భుతమైన సంగీతంతో అలరించడానికి వస్తున్నారు. విఎస్ జ్ఞానశేఖర్ సినిమాటోగ్రఫీ మరియు తోట తరణి ప్రొడక్షన్ డిజైన్ సినిమాకు ప్రధాన బలాలుగా నిలవనున్నాయి.

పవన్ కళ్యాణ్ తొలిసారిగా చారిత్రక చిత్రంలో కనిపించనుండటం హరి హర వీర మల్లు సినిమాకి ప్రధాన ఆకర్షణ. తారాగణం, సాంకేతిక నిపుణులు మరియు చిత్రీకరణకు సంబంధించిన ఇతర వివరాలను చిత్ర బృందం త్వరలో వెల్లడించనుంది.




# ఓజీ నుండి ఫస్ట్ గ్లింప్స్ హంగ్రీ చీతా విడుదల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భారీ యాక్షన్ డ్రామా 'ఓజీ' కోసం దర్శకుడు సుజీత్ తో చేతులు కలిపారు. ఆస్కార్ గెలుపొందిన ఆర్ఆర్ఆర్ చిత్రాన్ని నిర్మించిన ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అర్జున్ దాస్, శ్రీయా రెడ్డి, ప్రకాష్ రాజ్ వంటి భారీ తారాగణం ఉన్న ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. ప్రముఖ హిందీ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతి నాయకుడి పాత్ర పోషిస్తున్నారు.

పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని, ఈ చిత్రం నుండి ఈ రోజు అదిరిపోయే గ్లింప్స్ ని విడుదల చేశారు. దర్శకుడు సుజీత్, స్వరకర్త ఎస్ థమన్, నిర్మాత డీవీవీ దానయ్య తనయుడు కళ్యాణ్ దాసరి అభిమానులతో కలిసి గ్లింప్స్ ని వీక్షించారు. పెద్ద తెరపై తమ అభిమాన హీరోని చూడటం కోసం అభిమానులు తరలిరావడంతో థియేటర్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ గ్లింప్స్ పవన్ కళ్యాణ్ అభిమానులను సంతృప్తి పరిచిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

హంగ్రీ చీతా నటుడు అర్జున్ దాస్ వాయిస్‌ఓవర్‌తో పవన్ కళ్యాణ్ పాత్రను ప్రేక్షకులకు పరిచయం చేస్తూ ప్రారంభమవుతుంది. "పదేళ్ల క్రితం బొంబాయిలో వచ్చిన తుఫాను గుర్తుందా?. అది మట్టి, చెట్లతో పాటు సగం ఊరిని ఊడ్చేసింది. కానీ వాడు నరికిన మనుషుల రక్తాన్ని మాత్రం ఇప్పటికీ ఏ తుఫాను కడగలేకపోయింది. అదొక భయంకరమైన రక్తపు స్నానం. అలాంటోడు మళ్ళీ తిరిగి వస్తున్నాడు అంటే.. అతను సైతాను అవుతాడు" అంటూ ఒక్క డైలాగ్ తో పవన్ కళ్యాణ్ పాత్ర ఏ స్థాయిలో ఉండబోతుందో చెప్పారు.పవన్ కళ్యాణ్‌ను మునుపెన్నడూ చూడని అవతార్‌లోచూపిస్తూ, ఓజీ చిత్రం యాక్షన్ ప్రియులను కనువిందు చేయనుంది. స్లో-మోషన్ షాట్‌లు, స్టైలిష్ సినిమాటోగ్రఫీ, బలమైన కథా నేపథ్యం, ఎస్ థమన్ అద్భుతమైన సంగీతంతో పవన్ కళ్యాణ్‌కి అభిమానిగా దర్శకుడు సుజీత్ అందించే సంపూర్ణ నివాళిగా ఈ సినిమా నిలవనుంది. ఈ 99 సెకన్ల గ్లింప్స్ ఇంకాసేపు ఉంటే బాగుండు అనే భావనను మనకు కలిగిస్తుంది.

ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. ఈ నెలలో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. పాన్-ఇండియన్ స్థాయి గల భారీ తారాగణం యొక్క సామర్థ్యాలను ఉపయోగించుకుంటూ, క్లిష్టమైన యాక్షన్ సన్నివేశాలను అద్భుతంగా తెరకెక్కిస్తూ ఓజీ ని గొప్ప చిత్రంగా తీర్చిదిద్దుతున్న దర్శకుడు సుజీత్ ప్రతిభ పట్ల నిర్మాతలు ఎంతో సంతృప్తిగా ఉన్నారు. థియేటర్లలో ఈ చిత్రం ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందిస్తుందని చిత్ర బృందం నమ్మకంగా ఉంది. పవన్ కళ్యాణ్, ప్రియాంక మోహన్ జోడిని తెరపై చూడటానికి ప్రేక్షకులు కూడా అంతే ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.




Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950